ప్రజాశక్తి
మంగళవారం 24 జనవరి 2023 5 కర్నూలు

కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్న నాయకులు

108 ఉద్యోగులకు పని భద్రత కల్పించాలి

- సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయ్ - 108 కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ఒక రోజు నిరసన దీక్షలు

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

రాష్ట్రవ్యాప్తంగా 108 సంస్థలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు పని భద్రత కల్పించి రెగ్యులర్ చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.గౌస్‌దేశాయ్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. సోమవారం 108 కాంట్రాక్ట్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం ఒకరోజు నిరసన దీక్షకు పిలుపునిచ్చారు. అందులో భాగంగా సోమవారం కర్నూలు నగరంలోని ధర్నా చౌక్‌లో 108 కాంట్రాక్ట్ ఉద్యోగుల దీక్ష శిబిరాన్ని గౌస్ దేశాయ్ దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా నాయకుడు తారకరామ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి గౌస్‌దేశాయ్ మాట్లాడుతూ గత అనేక సంవత్సరాల నుండి ప్రాణాపాయస్థితిలో ఉన్న ప్రజలను కాపాడుతూ పనిచేస్తున్న 108 సంస్థ ఉద్యోగులకు పని భద్రత ఏమాత్రం లేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా 4500 మంది పని చేస్తుంటే చిన్న చిన్న కారణాలతో 72 మందిని విధుల నుండి తొలగించారని, ఇది చాలా దుర్మార్గమైన చర్య అని విధుల నుండి తొలగించిన వారిని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అరబిందో సంస్థ వచ్చినప్పటి నుండి ఉద్యోగులకు పని భద్రత లేదని, వేధింపులు పెరిగాయని చిన్నచిన్న కారణాలతో విధుల నుండి సస్పెండ్ చేయడం సరైన పద్ధతి కాదని ఆయన విమర్శించారు. ప్రతినెలా జీతాలు ఇవ్వడంలో కూడా ఏజెన్సీ యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తుందని ఇప్పటికే రెండు నెలలు వేతనంలో బకాయిలు ఉన్నాయని వాటిని తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు.ముఖ్యమంత్రి ఎన్నికల ముందు 108 ఉద్యోగులకు ఇచ్చిన హామీని నెరవేర్చాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, పెండింగ్ వేతనాలు చెల్లించాలని, 108 ఉద్యోగుల ను ఆప్కాస్‌లో విలీనం చేస్తామని ఇప్పటిదాకా చేయకపోవడం సరైన పద్ధతి కాదని తక్షణమే 108 ఉద్యోగులను ఆప్కాస్ కలపాలని డిమాండ్ చేశారు. బుజ్జి, జీవన్, మహేష్, తారక్, పవన్ గోపాల్, వెంకట శేషయ్య, రాజశేఖర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, జీవన్, శేషయ్య, ప్రవీణ్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. హామీలను అమలు చేయడం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయి అన్నారు.

దీక్షలనుద్దేశించి మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌస్‌దేశాయ్

'సబ్ ప్లాన్'ను శాశ్వత చట్టంగా మార్చాలి

- కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద్‌బాబు
- కెవిపిఎస్, దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వత చట్టంగా మార్చాలని కెవిపిఎస్ దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. సోమవారం కలెక్టరేట్ ఎదుట గాంధీ విగ్రహం సమీపంలో కెవిపిఎస్, ఇతర దళిత సంఘాల ఆధ్వర్యంలో ఎస్‌సి, ఎస్‌టి సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయాలని కోరుతూ ధర్నా నిర్వహించారు. స్కావెంజర్స్ కార్మికహక్కుల పోరాట సంఘం జిల్లా కార్యదర్శి ఆంధ్ర గురుస్వామి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమాన్ని ఉద్దేశించి కెవిపియస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి ఆనంద్ బాబు, డిహెచ్‌పిఎస్ జిల్లా కార్యదర్శి సి.మహేష్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు హుసేన్, ఎంఆర్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు సందెపోగు ప్రదీప్ కుమార్, కాటికాపరి గుంతలుతీసే బేగరుల సంఘం జిల్లా కార్యదర్శి ఎన్‌జి.కృష్ణ, చర్మకార వృత్తి దారుల సంఘం జిల్లా అధ్యక్షులు హెచ్.జయరాజు, నాయకులు ఆంథోని, ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం జిల్లా నాయకులు మామిడికాయల రాజు, కెవిపిఎస్ జిల్లా మహిళా నాయకులు డి.విజయమ్మ, కెవిపిఎస్ కర్నూలు ఓల్డ్ సిటీ అధ్యక్షులు ఆర్.రమణ పాల్గొని మాట్లాడారు. సుదీర్ఘ ఐక్య పోరాటం ద్వారా సాధించుకున్న ఎస్‌సిఎస్‌టి సబ్ ప్లాన్ చట్టం 2013 నియమ నిబంధనలు చాప్టర్ 4 ద్వారా జనవరి 23కు దానికాలపరిమితి ముగిసిందన్నారు. గత రెండు వారాలుగా కెవిపిఎస్ కలిసి వచ్చిన సంఘాలను రాష్ట్రవ్యాప్తంగా కలుపుకొని నిర్వహిస్తున్న పోరాటాలను గౌరవించి చట్టాన్ని మరో 10 ఏళ్లకు రాష్ట్ర ప్రభుత్వం పొడిగించిందన్నారు. గత పది సంవత్సరాల కాలంలో కేవలం 54.5శాతం నిధులు మాత్రమే ఖర్చు చేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక సబ్‌ప్లాన్ చట్టానికి సంబంధించిన నిధులను నిధులను పక్కదారి పట్టించారన్నారు. సబ్ ప్లాన్ చట్టాన్ని శాశ్వతంగా అమలు చేయడంతో పాటు నిధులను దళితుల జనాభా ప్రాతిపదికన కేటాయించి, ఖర్చు చేయాలని వారు డిమాండ్ చేశారు. ధర్నా కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు ఇతర ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్కూల్ గేమ్స్
వాలీబాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూల్ స్పోర్ట్స్

రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ పోటీలు కర్నూలు ఏ క్యాంపు మాంటిసోరి పాఠశాలలో సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల ప్రారంభోత్సవం కర్నూలు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి హనుమంతరావు మాంటిసోరి విద్యాసంస్థల అధినేత కెవిఎస్.రాజశేఖర్ జిల్లా పిఇటిల సంఘం ముఖ్య పోషకులు ఎస్.రామచంద్రారెడ్డి, పోటీల పరిశీలకులు బంగారు రాజు, ప్రధాన ఉపాధ్యాయులు పార్థసారథి జిల్లా స్కూల్‌గేమ్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ జి.లక్ష్మయ్య, పిఇటిల సంఘం ప్రతినిధులు డివి.సుబ్బారెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు, విజయ్‌కుమార్, శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రారంభ కార్యక్రమంలో అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి జాతీయ పతాకావిష్కరణ చేశారు. అనంతరం 13 జిల్లాలకు చెందిన అండర్ 17బాల బాలికలు గౌరవ వందనాన్ని ముఖ్య అతిథులు స్వీకరించారు. ఏ క్యాంపు మాంటిసోరి స్కూలుకు చెందిన విద్యార్థిని విద్యార్థుల సాంస్కృతిక విన్యాసాలు అలరించాయి. ఆర్గనైజింగ్ సెక్రటరీ జి లక్ష్మయ్య మాట్లాడుతూ 13 జిల్లాలకు చెందినఅండర్ 17 బాల,బాలికల జట్లకు చెందిన 450 మంది క్రీడాకారులు క్రీడా అధికారులు పాల్గొన్నారు.

మొదటి రోజు పోటీల వివరాలు : కర్నూలునగరంలో జరుగుతున్న 66వ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ వాలీబాల్ అండర్ 17 పోటీలలో బాలుర విభాగంలో నెల్లూరు జిల్లా జట్టుపై కర్నూలు జిల్లా జట్టు మొదటి రోజు ముందంజగా నిలిచిందని జిల్లా స్కూల్ గేమ్స్ కార్యదర్శి జోసెఫ్ లక్ష్మయ్య తెలిపారు. లీగ్ దశలో విజయనగరం జట్టు పై విశాఖపట్నం జిల్లా జట్టు 25-17, 25-14 స్కోర్ తేడాతో గెలిచింది. శ్రీకాకుళం జట్టు పై పశ్చిమ గోదావరి జట్టుపై 27-25, 25-22 స్కోర్ తేడాతో గెలిచింది. ప్రకాశం జట్టుపై చిత్తూరు జట్టు 25-21, 25-22 స్కోర్ తేడాతో గెలిచింది. కృష్ణ జిల్లా జట్టు కడప జిల్లా జట్టు పై 27-23, 25-19 స్కోర్ తేడాతో గెలుపొందింది. బాలికల విభాగంలో గుంటూరు జట్టుపై అనంతపూర్ జట్టు 25-08, 25-12 స్కోర్ తేడాతో గెలవగా తూర్పుగోదావరి జిల్లా జట్టుపై పశ్చిమగోదావరి జిల్లా జట్టు 25-19, 25-19 స్కోర్ తేడాతో గెలిచింది. కడప జిల్లా జట్టుపై కర్నూలు జట్టు 25-12, 25-18 స్కోర్ తేడాతో గెలిచింది. విశాఖపట్నం జిల్లా జట్టుపై కృష్ణాజిల్లా జట్టు 27-09,25-16 స్కోర్ తేడాతో పొంది రెండో రౌండ్‌కు అర్హత సాధించాయి.

క్రీడాకారుల నుంచి గౌరవ వందనం స్వీకరిస్తున్న అతిథులు

గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని శాఖల జిల్లా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సోమవారం గణతంత్ర దినోత్సవ ఏర్పాట్ల పై అన్ని శాఖల జిల్లా అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో కరోనా మహమ్మారి విజృంభించిన తరుణంలో ప్రభుత్వ వేడుకలను చాలా జాగ్రత్తగా నిర్వహించుకున్నామన్నారు. ఈ ఏడాది ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల ప్రగతి ప్రతిబింబించేలా ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలన్నారు. జనవరి 26న ఉత్తమ ఉద్యోగులకు అందించే ప్రశంసాపత్రాలకు సంబంధించిన జాబితాను ప్రతిశాఖ వారు జిల్లా రెవెన్యూ అధికారి కార్యాలయానికి పంపించాలని జిల్లా అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో ఎక్కువ మంది విద్యార్థులు పాల్గొని, ప్రదర్శనలు ఇచ్చేలా చూడాలని జిల్లా విద్యాశాఖ అధికారి రంగా రెడ్డిని ఆదేశించారు.

25న జాతీయ ఓటర్ల దినోత్సవం

ఈ నెల 25న జాతీయ ఓటర్ల దినోత్సవం నిర్వహించాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్లోని సునయన ఆడిటోరియంలో నిర్వహించిన స్పందన కార్యక్రమం బాధితుల వినతులను స్వీకరించారు. అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమాన్ని అధికారులు సీరియస్‌గా తీసుకోవాలన్నారు. స్పందనలో వచ్చిన ప్రతి దరఖాస్తును జాగ్రత్తగా పరిశీలించి, నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తమ సిబ్బందితో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ప్రతిజ్ఞ చేయించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

26 నుంచి ప్లాస్టిక్ బ్యానర్లు నిషేధం

- కలెక్టర్ కోటేశ్వరరావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈనెల 26 నుండి ప్లాస్టిక్ బ్యానర్ల నిషేధం ఖచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లోని సునయన ఆడిటోరియంలో ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల వాడకాన్ని రద్దు సంబంధించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 26 నుండి అన్ని రకాల ప్లాస్టిక్ బ్యానర్లను నిషేధించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లను తయారు చేయడం, కొనుగోలు చేయడం, వినియోగించడం చేయకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎవ్వరైనా నియమాలను ఉల్లంఘించి ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్లను వినియోగించినట్లయితే అలాంటి వారికి ఒక స్క్వేర్ ఫీట్‌కు రూ.100 చొప్పున జరిమానా విధించడంతో పాటు ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ 1986 ప్రకారం వారిని ప్రాసిక్యూట్ చేస్తామన్నారు. అంతేకాకుండా అన్ని రకాల ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ బ్యాగులను కూడా మనం వాడకుండా ఇతరులను వాడనివ్వకుండా చూసే బాధ్యత ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి నాగేశ్వరరావు, కర్నూలు ఆర్‌డిఓ హరి ప్రసాద్, కర్నూలు నగర పాలక సంస్థ అసిస్టెంట్ కమిషనర్ రామలింగేశ్వర రెడ్డి , కర్నూలు నగర పాలక సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

బాలబాలికలకు సమాన హక్కులు

బాల బాలికలు ఇద్దరికీ సమాన హక్కుల అందించాలని కలెక్టర్ పి.కోటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం భేటీ పడావో- బేటి బచావో వాల్ పోస్టర్లను జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18 నుంచి 24 వరకు నిర్వహించుకుంటున్నామన్నారు. ఈ వారోత్సవాలను సంబంధిత శాఖల వారందరూ ప్రజలకు అవగాహన కల్పించి ఆడపిల్లలను రక్షించుకుందాం- ఆడపిల్లలను చదివించుకుందామని తెలిపారు. బాలికలను కూడా ఉన్నత విద్యను అభ్యసించేలా చూడాలన్నారు. లింగ వివక్షతను , గర్భస్థ లింగ నిర్ధారణ పద్ధతులను వ్యతిరేకిస్తూ బాలికల మనుగడకు ఎదురయ్యే ఎటువంటి ఆటంకాలనైనా నిరోధించుటకు అందరం ప్రయత్నం చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి కుమారి, ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది, జిల్లా అధికారులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి మద్దిలేటి, తదితరులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ ఫ్లెక్సీ బ్యానర్ల వాడకం రద్దుకు సంబంధించిన గోడపత్రికలను ఆవిష్కరిస్తున్న కలెక్టర్

పోలీస్ స్పందనకు 117 ఫిర్యాదులు

ప్రజాశక్తి కర్నూలు క్రైమ్

సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 117 ఫిర్యాదులు వచ్చాయని జిల్లా ఎస్‌పి సిద్ధార్థ్ కౌశల్ అన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందనకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారుల సమస్యలను జిల్లా ఎస్‌పి అడిగి తెలుసుకున్నారు. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ...భార్యకు గవర్నమెంట్ జాబు ఇప్పిస్తానని ఒక వ్యక్తి మోసగించి మా వద్ద డబ్బులు లేనప్పటికీ, మమ్మల్ని ప్రలోభ పెట్టి, అప్పులు చేయించి, ఆ డబ్బులు తీసుకొని మోసం చేశాడని కర్నూల్ శ్రీరామ్ నగర్‌కు చెందిన సుబ్బనాచారి ఫిర్యాదు చేశారు. తాను హాస్పిటల్లో చికిత్స పొందుతున్నప్పుడు తెలియకుండా నా భార్య, నా కూతురు కలిసి నా ఇంటిని అమ్మి వేశారని నా ఇంటిని నాకు ఇప్పించి న్యాయం చేయగలరని కర్నూలు రెవిన్యూ కాలనీకి చెందిన నారాయణ గౌడ్ ఫిర్యాదు చేశారు. కర్నూలు సంతోష్ నగర్ లోని మా స్థలంను దౌర్జన్యంగా గోడలు కట్టి ఆక్రమించుకున్నారని కర్నూలుకు చెందిన కృష్ణయ్య ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆఫీస్‌లో పిఎంజివై కింద ప్రభుత్వ ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి కర్నూలు కు చెందిన వ్యక్తి డబ్బులు తీసుకొని మోసం చేశాడని బేతంచెర్ల మండలం సిమెంట్ నగర్ కు చెందిన ఖలీల్ అహ్మద్ ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులన్నింటిపై విచారించి బాధితులకు న్యాయం చేస్తామని ఎస్‌పి హామీ ఇచ్చారు. సెబ్ అడిషనల్ ఎస్పీ కృష్ణకాంత్ పటేల్, అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ డి. ప్రసాద్, డిఎస్‌పి నాగభూషణం, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు పాల్గొన్నారు.

ఇస్మాయిల్, శ్రీనివాసరావును అరెస్టు చేయాలి

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాయలసీమ యూనివర్సిటీ సుపరిన్‌టెన్‌డెంట్ ఇస్మాయిల్, రిటైర్డ్ ప్రొఫెసర్ శ్రీనివాసరావులను అరెస్టు చేయాలని ఆత్మగౌరవ పోరాట సమితి నేతలు డిమాండ్ చేశారు. సోమవారం అంబేద్కర్ భవన్ నుండి కలెక్టరేట్ వరకు ఆత్మగౌరవ పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన ప్రదర్శన నిర్వహించి అనంతరం ధర్నా చేపట్టారు. పోరాట సమితి నాయకులు జయన్న, ఆనంద్ బాబు, కొమ్మపాలెం శ్రీనివాసులు, దామోదరం రాధాకృష్ణ, పోతుల శేఖర్, నాగేశ్వరి ఇతర నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిని ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం దుర్మార్గమన్నారు. అరెస్టు చేసి వెంటనే వీరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. భవిష్యత్తులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసే వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ ను కలిసి వారు వినతిపత్రం సమర్పించారు.

చేతి వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :

చేతి వృత్తిదారుల సమస్యలు పరిష్కరించాలని చేతి వృత్తిదారుల జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ సి.గురుశేఖర్ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు చేతి వృత్తిదారుల జిల్లా సమన్వయ కమిటీ కన్వీనర్ సి.గురుశేఖర్, వత్తి సంఘాల సీనియర్ నాయకులు పి.గోవిందు, రజక వృత్తిదారుల సంఘం కర్నూలు ఓల్డ్ సిటీ కార్యదర్శి శ్రీనివాసులు, అధ్యక్షురాలు జయమ్మ, ఉపాధ్యక్షుడు శేఖర్ బాబు, గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా నాయకులు రవిశేఖర్ కలిసి వినతి పత్రం సమర్పించారు. చేనేత రజక వృత్తిదారులు, గొర్రెల మేకల పెంపకం దారులు, కల్లుగీత, మత్స్యకారులు, కుమ్మరి, కమ్మరి, మేదరి, వడ్రంగి. దర్జీ, స్వర్ణకారులు, శిల్పి, నాయిబ్రాహ్మణ, వడ్డెర, పూసల బట్రాజులు, దూదేకుల, వాల్మీకి, వంటి దాదాపు జిల్లాలో 10 లక్షల మంది చేతి వృత్తిదారులు వివిధ వృత్తులపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. రజకులు, నాయి బ్రాహ్మణులు సాంఘిక వివక్షతకు గురవుతున్నారని, వారికి ఎస్సీ ఎస్టీ తరహాలో సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలన్నారు. జగనన్న చేదోడు ఆర్థిక సహాయం వృత్తిచేసే వారందరికీ ఇవ్వాలని కోరారు. చేతి వృత్తి దారుల కుటుంబం సంక్షేమం కోసం రూ.25 వేల ఆర్థిక సహకారం నగదు బదిలీ అందించాలన్నారు. ప్రతి వృత్తిదారునికి కుటుంబానికి నెలకు రూ.3000 పెన్షన్ మంజూరు చేయాలన్నారు. వృత్తి నిర్వహణలో ప్రమాదవశాత్తు మరణించిన వృత్తిదార కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని వారు పేర్కొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సి.గురుశేఖర్

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు సోమవారం ఘనంగా నిర్వహించారు. కల్లూరు చెన్నమ్మ సర్కిల్ టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి నాయకులు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ పెరుగు పురుషోత్తం రెడ్డి, ప్రభాకర్ యాదవ్, పార్వతమ్మ, మండల అధ్యక్షులు రామాంజనేయులు అర్బన్ నాయకులు కేతురు మధు, గంగాధర్ గౌడ్, పందిపాడు దేవేంద్రారెడ్డి కల్లూరు పోలి రెడ్డి, శరీన్ నగర్ జయన్న, రాంబాబు, 29వ వార్డు ఎస్కే శ్రీనివాసరావు, ఉలిందకొండ సుబ్బరాయుడు, దొడ్డిపాడు మహబూబ్ బాషా, వెంకటేష్ బాబు, రవి ప్రకాష్ రెడ్డి సులేమాన్ పాల్గొన్నారు.

ఓర్వకల్లు మండలంలో: ఓర్వకల్లు మండలం హుస్సేనపురంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా కార్యకర్తలు నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శభాకాంక్షలు తెలిపారు.

చెన్నమ్మ సర్కిల్‌లో కేక్ కట్ చేస్తున్న గౌరుచరిత, పార్వతమ్మ తదితరులు

అక్రమ మట్టి తవ్వకందారులపై చర్యలు తీసుకోవాలి : ఎపి రైతు సంఘం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :

ఓర్వకల్ మండలం శకునాల గ్రామంలోని సర్వేనెంబర్ 155-163 లో 18 ఎకరాల శివాలయం వీరభద్రస్వామి భూముల్లో అక్రమ మట్టి తవ్వకాలు జరిపిన వారిపై చర్యలు చేపట్టాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కలెక్టర్‌కు జి రామకృష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బి.నాగన్న, రైతు సంఘం మండల కార్యదర్శి చంద్రబాబు నాయుడు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగ జి.రామకృష్ణ మాట్లాడుతూ దేవాదాయ భూములలో కాంట్రాక్టర్లు యథేచ్ఛగా మట్టిని తవ్వి సోలార్ పరిశ్రమ వారికి వెంచర్లకు అమ్ముతుంటే అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. అనేకసార్లు గ్రామస్తులు, గ్రామ మండల అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేడని విమర్శించారు. 18 ఎకరాల భూమిని రెండేళ్ల కాలంలో పది అడుగులకు పైగానే తవ్వేశారంటే ప్రజాధనాన్ని ఏ విధంగా కొల్లగొట్టారో అర్థమవుతుందన్నారు. గతంలో ఆ భూములను సాగు చేసి వచ్చిన డబ్బుతో శివాలయం, వీరభద్ర స్వామి దేవాలయం పూజా పునస్కారాలు ఇతర ఖర్చులకు ఉప యోగించే వారిని అలాంటి భూములను సాగుకు పనికి రాకుండా చేయడం దారుణమని అన్నారు. మట్టిని తవ్వేసిన కాంట్రాక్టర్ల పైన చర్యలు తీసుకుని ఆ భూములను సాగు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ స్పందిస్తూ దేవదాయ శాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చాంద్ బాష, శివుడు, శివారెడ్డి, చంద్రన్న, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న జి.రామకృష్ణ , తదితరులు

జాతీయ లోక్‌అదాలత్ విజయవంతానికి కృషి

జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్. శ్రీనివాసరావు

ప్రజాశక్తి- కర్నూలు లీగర్

జిల్లాలో వివిధ న్యాయస్థానాల్లో పెండింగ్ కేసుల పరిష్కారం కోసం సుప్రీంకోర్టు ఆదేశాలతో ఫిబ్రవరి 11న జిల్లావ్యాప్తంగా నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌లో వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కారం చేసి కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు అందరూ కృషి చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎన్.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. సోమవారం ఆయన కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసులు పరిష్కారం జరగాలంటే మొదట కక్షిదారులు పరస్పరం కూర్చుని మాట్లాడుకున్నట్లయితే పరిష్కారమార్గం సులువుతుందన్నారు. లోక్ అదాలత్ కేసులు పరిష్కారం జరిగితే కక్షిదారులు ఇద్దరు గెలిచినట్లేనని భావిస్తారని పేర్కొన్నారు. గతంలో ప్రతిరోజు లోక్ ఆదాలత్‌లు నిర్వహించే వారిని ప్రస్తుతం సంవత్సరంలో చేపట్టే జాతీయ లోక్ అదాలత్ పాటు ప్రత్యేకంగా కొన్నిసార్లు చేపట్టే లోక్ ఆదాలత్‌లలో ప్రత్యేకమైన కేసులు పరిష్కారం చేస్తారన్నారు. ఫిబ్రవరి 11న రాజీ కాగల అన్ని రకాల కేసులు పరిష్కారం చేస్తారన్నారు. మార్చి నెలలో చేపట్టే లోక్ ఆదాలత్ రెవెన్యూ, సెప్టెంబర్‌లో రోడ్డు ప్రమాద కేసులు తదితర కేసులు పరిష్కారం చేస్తామన్నారు. ఈ లోక్ ఆదాలత్ జిల్లా వ్యాప్తంగా విజయవంతం చేసేందుకు కర్నూలు నంద్యాల జిల్లా కలెక్టర్లు ఎస్‌పిలు సహకారంతో వీలైనన్ని కేసుల పరిష్కారం కోసం కార్యాచరణ చేపట్టినట్లు చెప్పారు. కక్షిదారులకు తమ సమయం, డబ్బు ఆదా తో పాటు మానసిక ఆనందం కూడా ఉంటుందని ఆ దిశలో ఆలోచించి తమ కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా న్యాయాధికార సంస్థ కార్యదర్శి సిహెచ్‌విఎన్.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అంగన్వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలి

ప్రజాశక్తి -సి బెళగల్

మండలంలో అంగన్వాడీ కేంద్రాలను సక్రమంగా నిర్వహించాలని సిడిపిఒ వరలక్ష్మి పేర్కొన్నారు. సోమవారం ఆయా గ్రామాల్లో తనిఖీ చేపట్టి బెళగల్‌లో సెక్టార్‌లో సమీక్షించారు. బాలల హాజరు శాతం పెంచాలని, ప్రభుత్వం అందించే పౌష్టికాహారాలను పకడ్బందీగా అమలు చేయాలన్నారు. వేళలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైసర్లు పద్మావతి, మల్లీశ్వరి సిబ్బంది పాల్గొన్నారు.

అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా
స్పందన అర్జీలను పరిష్కరించండి
- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - ఆదోని

అర్జీలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

అర్జీదారులు సంతృప్తి చెందే విధంగా సమస్యలను పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులను ఆదేశించారు. సోమవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో బాధితుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. డివిజన్‌లోని అధికారులందరూ స్పందనకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజల అర్జీలను పరిష్కరించాలని తెలిపారు. సోమవారం స్పందనలో వచ్చిన అర్జీలను శనివారంలోపు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎలాంటి పరిస్థితుల్లోనూ అర్జీలు బియాండ్ ఎస్-ఎల్ఎలోకి రాకూడదన్నారు. ప్రతి సోమవారం స్పందనలో వచ్చిన అర్జీలను ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పరిష్కరించాలి వంటి వివరాలను శనివారం సాయంత్రంలోపు నివేదిక ఉన్నతాధికారులకు పంపాలన్నారు. స్పందన అర్జీలకు సంబంధించి ఎక్కువగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయన్నాయని, రెవెన్యూ అధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. స్పందనలో అర్జీదారుల సమస్యలను ఆయా మండలాల అధికారులకు ఫోన్‌లోనే తెలియజేసి వారి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. డిప్యూటీ డిఎంహెచ్ఒ సత్యవతి, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ శ్రీరామ మోహన్, ఆర్‌టిఒ శివారెడ్డి, డిఎల్‌పిఒ నూర్జహాన్, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిప్యూటీ తహశీల్దార్ రమాదేవి, ఎస్‌డబ్ల్యుఒ సుధాకర్, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ చేతన్ ప్రియ పాల్గొన్నారు.

చంద్రబాబుతోనే రాష్ట్రాభివృద్ధి
- టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ

ప్రజాశక్తి - హాలహర్వి

'ఇదేం ఖర్మ' నిర్వహిస్తున్న సుజాతమ్మ

రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే సైకో జగన్ పోవాలి, సైకిల్ రావాలని టిడిపి ఆలూరు నియోజక వర్గ ఇన్‌ఛార్జి కోట్ల సుజాతమ్మ తెలిపారు. సోమవారం మండలంలోని సిరుగాపురం, మల్లికార్జునపల్లి గ్రామాల్లో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, కష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. సైకో జగన్ పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులు అన్నీ, ఇన్ని కావన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు పెరగడమే కాక గ్రామాలు అభివృద్ధికి నోచుకోవడం లేదని తెలిపారు. అధికార పార్టీకి చెందిన సర్పంచులే బిల్లుల కోసం నిరసన వ్యక్తం చేస్తున్నారంటే ఈ పాలన ఎలా ఉందో ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలని తెలిపారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. టిడిపి మండల కన్వీనర్ సుధాకర్, రఘు ప్రసాద్ రెడ్డి, పాల్ రెడ్డి, ఉమాకాంత్ స్వామి, హాలహర్వి సర్పంచి మల్లికార్జున, వెంకటేష్ రెడ్డి పాల్గొన్నారు.

ధోబీ ఘాట్‌కు ప్రహరీ నిర్మాణం

ప్రజాశక్తి - ఆదోని

భూమి పూజ చేస్తున్న వైసిపి నాయకులు

రజకుల ధోబీ ఘాట్‌కు ప్రహరీ నిర్మాణం త్వరలో పూర్తి చేయిస్తామని మున్సిపల్ ఛైర్మన్ శాంత, వైసిపి యువ నాయకులు జయ మనోజ్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం పట్టణంలోని రాంజల వద్ద ధోబీ ఘాట్ ప్రహరీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రజకులు బట్టలు ఉతికే ఘాట్ సమీపంలోకి పశువులు, జీవాలు, పందులు రావడం వల్ల ఇబ్బందులు పడుతున్నామని తమ దృష్టికి తెచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి చొరవతో ప్రహరీ నిర్మిస్తున్నామని చెప్పారు. త్వరలోనే పూర్తి చేయిస్తామని తెలిపారు. ఎమ్మెల్యే గ్రాంట్స్ కింద రూ.15 లక్షలు, ఎంపీ నిధులు రూ.25 లక్షలు ఖర్చు చేయనున్నట్లు చెప్పారు. రజకులకు ప్రభుత్వం తరపున సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ నరసింహులు, రజక సంఘం పట్టణ కార్యదర్శి ముక్కన, ఉద్యోగ సంఘం నాయకులు నాగరాజు, సిద్ధప్ప, రజక సంఘం గౌరవాధ్యక్షులు వెంకటేశ్వర్లు, నాయకులు ఉరుకుంద, రామన్న, కౌన్సిలర్లు నాగరత్నమ్మ, మున్సిపల్ ఎంఇ నాగభూషణం రెడ్డి, టిపిఒ శ్రీనివాసులు, రజక సంఘం నాయకులు హుస్సేని, రామన్న, ఉరుకుంద, వీరన్న, నాగప్ప, రంజిత్, మహేష్ పాల్గొన్నారు.

కదులుతున్న వలస వాహనాలు...
- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - కౌతాళం

కౌతాళం మండలంలో వలస వాహనాలు రోజురోజుకూ కదిలిపోతున్నాయి. వలసల నివారణ గురించి అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలు వినిపిస్తూనే ఉన్నాయి. ప్రతి గ్రామం నుంచి లారీలు, బొలెరో వాహనాల ద్వారా గుంటూరు, బెంగళూరు, తదితర ప్రాంతాలకు అధికంగా తరలిపోతున్నారు. సోమవారం మండలంలోని ఉప్పరహాల్ గ్రామంలో రెండు బొలెరో వాహనాల్లో వందమందికి పైగా గుంటూరుకు వలస వెళ్లారు. మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాయ పనులు పూర్తి కావడంతో, వ్యవసాయ కూలీలకు పనులు దొరకకపోవడంతో వలస పోతున్నారు. మరి కొంతమంది రైతులు సాగు చేసిన పంటలు పండకపోవడంతో అప్పుల పాలై, ఆ అప్పులు తీర్చడానికి వలస వెళ్తున్నారు.

మిరప పంట నష్టాలు మిగిల్చింది
- హెచ్.లోకేష్, రైతు, ఉప్పరహాల్

రెండెకరాల్లో మిరప పంట సాగు చేశాను. పంట సాగు కోసం రూ.2 లక్షలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టాం. కనీసం రూ.50 వేలు కూడా దిగుబడి రాకపోవడంతో వలస వెళ్తున్నాం. అప్పులు తీర్చాలంటే వలస వెళ్లడం తప్పడం లేదు.

ఉప్పరహాలు గ్రామంలో వలస వెళ్తున్న కూలీలు

వలస నివారణకు చర్యలు తీసుకోండి
- రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులు మల్లయ్య

మండలంలో రోజురోజుకు వలసలు పెరుగుతున్నాయి. వలసల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలి. ఈ ఏడాది అధిక వర్షాలతో రైతులు ఆర్థికంగా నష్టపోయారు. వలసల నివారణ కోసం అధికారులు చర్యలు తీసుకోకపోతే రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతాం.

ఘనంగా ఖాదర్‌లింగ స్వామి జయంతి వేడుకలు

ప్రజాశక్తి - కౌతాళం

ఆంధ్ర, కర్ణాటక సరిహద్దు మండలమైన కౌతాళంలో వెలసిన శ్రీజగద్గురు ఖాదర్ లింగ స్వామి జయంతి వేడుకలు భక్తుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సోమవారం స్వామివారి జయంతి వేడుకలను దర్గా ధర్మకర్త సయ్యద్ మున్నా పాషా సాహెబ్ ఆధ్వర్యంలో దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు. దర్గాను విద్యుద్దీపాలతో, రంగురంగుల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. వేడుకల్లో వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై.ప్రదీప్ రెడ్డి, మండల నాయకులు దాట్ల కృష్ణంరాజు, అత్రి గౌడు, సర్పంచి పాల్ దినకరన్, వైస్ ఎంపిపి బుజ్జి స్వామి, చౌదరి బసవరాజ్, ఉరుకుంద ట్రస్ట్ బోర్డు మెంబర్ వెంకోబా, వడ్డే రాముడు, తిక్కయ్య, అబ్దుల్ సమ్మద్, దాట్ల సుబ్బరాజు, రాఘవేంద్ర రెడ్డి, పాల్గొని పూజలు నిర్వహించారు. అలాగే టిడిపి మంత్రాలయం సీనియర్ నాయకులు ఉల్లిగయ్య, నీలకంఠ రెడ్డి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్న బసప్ప, టిడిపి రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, జిల్లా కార్యదర్శి వెంకటపతి రాజు, రాజానందులు వేర్వేరుగా పాల్గొని పూజలు నిర్వహించారు. స్వామివారి దర్శనానికి వచ్చిన పార్టీ నాయకులకు దర్గా ధర్మకర్త మున్నా పాషా శాలువా, పూలమాలలతో సన్మానించారు. దర్గాకు వచ్చిన భక్తులందరికీ అన్నదానం ఏర్పాటు చేశారు.

వేడుకల్లో పాల్గొన్న నాయకులు

రోడ్డు ఏర్పాటు చేసినందుకు ఎంపిపికి సన్మానం

ప్రజాశక్తి - గోనెగండ్ల

గోనెగండ్ల ఎస్సీ కాలనీలో రోడ్డు ఏర్పాటు చేసినందుకు ఎంపిపి నసురుద్దీన్, ఆయన కుమారుడు టి.బందేనవాజ్‌ను కాలనీ వాసులు సోమవారం గజమాలతో సన్మానించారు. స్వీపర్ బతకన్న ఇంటి నుంచి చాకలి వీధి వరకు రూ.7 లక్షలతో డ్రెయినేజీ వేసి మట్టి రోడ్డును ఏర్పాటు చేశారు. సుమారు 25 ఏళ్లుగా రహదారి లేక, మురుగునీరు వెళ్లే ఏర్పాటు లేక ఇబ్బందులు ఎదుర్కొన్నామని, ఎంతమంది దృష్టికి తీసుకెళ్లినా సమస్యను ఎవరూ పరిష్కరించలేదని కాలనీవాసులు తెలిపారు. ఎంపిపి నసురుద్దీన్, ఆయన కుమారుడు బందే నవాజ్ స్పందించి ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించారని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీవాసులు ఎంపిపిని సన్మానించారు. అనంతరం నిధులు విడుదల చేసిన ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డికి కృతజ్ఞతలు తెలిపేందుకు ఎమ్మిగనూరుకు వెళ్లారు.

ఎంపిపిని సన్మానిస్తున్న ఎస్సీ కాలనీ వాసులు

రహదారి నిబంధనలు పాటించాలి
- ఎంవిఐ శిశిర దీప్తి, ఎస్ఐ వేణుగోపాల్ రాజు

ప్రజాశక్తి-మంత్రాలయం

రహదారి భద్రత నియమాలు పాటించి రక్షణ పొందాలని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ శిశిర దీప్తి, ఎస్ఐ వేణుగోపాల్ రాజు సూచించారు. సోమవారం రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా స్థానిక రాఘవేంద్ర డిగ్రీ కళాశాలలో రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ద్విచక్ర వాహన దారులు కచ్చితంగా హెల్మెట్ ధరించాలని, మితవేగంతో ప్రయాణించాలని కోరారు. ఇక ఆటో డ్రైవర్లు, ఇతర వాహనాల డ్రైవర్లు రహదారి నిబంధనలు పాటించాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ సుబ్బరాయుడు పాల్గొన్నారు.

ఆలూరు ఎస్ఐగా నాయక్

ప్రజాశక్తి-ఆలూరు

ఆలూరు ఎస్ఐగా డాక్టర్ నాయక్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకుముందు విధులు నిర్వహించిన ఎస్ఐ రామనుజులు ఇంటెలిజెన్స్ విభాగానికి బదిలీపై వెళ్లారు. కడప జిల్లా చాపడు పోలీసు స్టేషన్ నుంచి బదిలీపై నాయక్ ఆలూరుకు వచ్చారు. శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు సహకరించాలని కోరారు.

సమస్యలు పరిష్కరించండయ్యా..!
- మంత్రికి దళిత కాలనీ వాసుల వినతి

ప్రజాశక్తి - ఆస్పరి

కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆస్పరి గ్రామంలోని దళిత కాలనీ వాసులు రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరామ్‌కు విన్నవించారు. సోమవారం సర్పంచి మూలింటి రాధమ్మ ఆధ్వర్యంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. కాలనీలో డ్రెయినేజీ సమస్య వేధిస్తోందని, తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నామని, పింఛన్లు, ఇల్లు లేక ఇబ్బంది ఎదుర్కొంటున్నామని దళితులు మంత్రి ముందు వాపోయారు. మంత్రి స్పందిస్తూ... సచివాలయానికి మంజూరయిన రూ.20 లక్షలను డ్రెయినేజీ, తాగునీటి పైపులైన్ కోసం ఖర్చు చేయాలని సర్పంచికి సూచించారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అందేలా చూడాలని అధికారులు, వాలంటీర్లను ఆదేశించారు. జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, జడ్‌పిటిసి దొరబాబు, సింగిల్‌విండో ఛైర్మన్ గోవర్ధన్, వైసిపి మండల కన్వీనర్, కోకన్వీనర్ పెద్దయ్య, పురుషోత్తమ రెడ్డి, సిఇఒ అశోక్, సర్పంచి, ఎంపిటిసిలు హరికృష్ణ, వెంకటేష్, మహాలక్ష్మి, రాధాకృష్ణ, శ్రీరాములు, నాయకులు తిమ్మప్ప, ప్రకాష్, రంగన్న, అలిబాష, శ్రీరాములు, శివ పాల్గొన్నారు.

మా భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేయించండి
- మంత్రికి విలేకరుల వినతి

మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో ప్రభుత్వం జర్నలిస్టులకు మంజూరు చేసిన అసైన్‌మెంట్ భూమిని రికార్డుల్లో నమోదు చేయించాలని విలేకరులు మంత్రికి విన్నవించారు. ముత్తుకూరు గ్రామ పరిధిలో ఒక్కో విలేకరికి రెండెకరాలకు పైగానే భూమిని ఇచ్చి పట్టాలు మంజూరు చేసిందని తెలిపారు. కొంతకాలంగా భూమిని సాగు చేసుకుంటుండగా గ్రామానికి చెందిన టిడిపి నాయకులు స్థానిక దళితులతో కలిసి అడ్డుపడుతున్నారని చెప్పారు. వారి వద్ద భూమికి సంబంధించి ఎలాంటి పత్రాలు లేకున్నా అడ్డుకోవడం తగదన్నారు. తమ భూములను ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. విలేకరులు తిమ్మన్న, చంద్రశేఖర్, నాగన్న, మురళీ, శ్రీనివాసులు, శివ,

మంత్రిని, ఆయన సోదరులను సన్మానిస్తున్న నాయకులు

ఆర్థిక సాయం అందిస్తున్న ఆల్ఫ్రెడ్ రాజు

క్రీడాకారుడు షాషావలీకి ఆర్థికసాయం

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

పేదింటి కళాకారుడు షాషావలీకి మల్లెల గ్రూప్స్ అధినేత ఆల్ఫ్రెడ్ రాజు సోమవారం ఆర్థిక సహాయం అందించారు. క్రీడాకారుడు షాషావలీ రాష్ట్రస్థాయి అసోసియేషన్ మీట్ కబడ్డీ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 25న విశాఖపట్నంలో జరిగే పోటీలో పాల్గొననున్నారు. రవాణా ఖర్చులకు డబ్బులు లేకపోవడంతో మల్లెల గ్రూపు అధినేత, ఎఐసిసి రాష్ట్ర కార్యదర్శి మల్లెల ఆల్ఫ్రెడ్ రాజ్‌కు విషయం తెలియడంతో క్రీడాకారునికి తక్షణమే రవాణా ఖర్చులకు సహాయం అందించారు. ఎవరైనా కింది స్థాయి నుంచి పైస్థాయికి వెళ్లేందుకు తాము అండగా ఉంటామని ఆల్ఫ్రెడ్ రాజు తెలిపారు. ఆల్ఫ్రెడ్ రాజుకు షాషావలీ కృతజ్ఞతలు తెలిపారు.

భూసర్వేకు సహకరించాలి
- తహశీల్దార్ లక్ష్మీనారాయణ

ప్రజాశక్తి - చిప్పగిరి

భవిష్యత్తులో పొలాల గురించి సమస్య ఎదురుకాకూడదని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రభుత్వం భూసర్వే చేపట్టిందని, రైతులందరూ సహకరిస్తేనే సర్వే త్వరగా పూర్తవుతుందని తహశీల్దార్ లక్ష్మీనారాయణ రైతులకు తెలిపారు. సోమవారం ఆయన తహశీల్దార్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొన్ని గ్రామాల్లో రెవెన్యూ కార్యదర్శులు రైతుల పొలాలకు సంబంధించి సర్వే చేపడుతున్నారని తెలిపారు. రైతులు తప్పకుండా రావాలని సమాచారం ఇచ్చినా రావడం లేదని రెవెన్యూ ఉద్యోగులు తమ దగ్గర వాపోతున్నారని చెప్పారు. భూ సర్వే అనేది రైతుల వారసత్వానికి, భవిష్యత్తుకు చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. ప్రతి రైతూ సహకరించాలని కోరారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం : వైసిపి
- మృతుల కుటుంబాలకు రూ.30 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి - మంత్రాలయం

బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని వైసిపి యువ నేత ప్రదీప్ రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం మండలంలోని రచ్చుమర్రి గ్రామంలో మృతుల కుటుంబాలను ప్రదీప్ రెడ్డి పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. గ్రామానికి చెందిన వడ్ల నరసప్ప (80) అనారోగ్యంతో ఆదివారం రాత్రి మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఆయన మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గ్రామంలో 5 రోజుల క్రితం తెలుగు చిన్న బంగారప్ప (53), చెట్ల లక్ష్మి రెడ్డి (70) అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మూడు కుటుంబాలకు రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. రోగప్ప, బొజ్జప్ప, వెంకోబా, రవి రెడ్డి, శ్రీనివాసులు, లక్ష్మప్ప, మేకల నారాయణ, కోసిగి నారాయణ, రామాంజి, దుబ్బన్న, నరసింహులు, నరసప్ప, ఈరన్న, హనుమంతు, బంగారప్ప ఉన్నారు.

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రదీప్‌రెడ్డి

ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న సీతారామి రెడ్డి

నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు
- వైసిపి మంత్రాలయం సీనియర్ నాయకులు సీతారామిరెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

నేటి బాలలే రేపటి పౌరులంటారు, కానీ నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు కూడా అని వైసిపి మంత్రాలయం సీనియర్ నాయకులు వై.సీతా రామిరెడ్డి తెలిపారు. సోమవారం ఆదోని పట్టణంలోని భీమాస్ కళాశాలలో కళాశాల సెక్రటరీ పిఎన్.విష్ణువర్ధన్ రెడ్డితో కలిసి అధునాతన వసతులతో కూడిన డేటా అనలైటికల్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థుల్లో కొత్త తరం సృజనాత్మక ఆలోచనలు వెలికి తీసే ప్రయత్నం నిరంతరం జరుగుతూనే ఉండాలన్నారు. విద్యార్థులకు సాంకేతికతతో పాటు ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందించడంలో ల్యాబ్‌లు ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. ప్రిన్సిపల్ జిఎస్.సురేంద్ర బాబు పాల్గొన్నారు.

టిడ్కో గృహాలను పూర్తి చేయాలి
- సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - ఆదోని

పట్టణ శివారులోని శిరుగుప్ప రోడ్డు వద్ద నిర్మిస్తున్న టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతులు కల్పించి, అసంపూర్తిగా ఉన్న టిడ్కో గృహాలను వెంటనే పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని సిపిఎం సీనియర్ నాయకులు ఈరన్న, పట్టణ కార్యదర్శి లక్ష్మన్న డిమాండ్ చేశారు. సోమవారం ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగేళ్లు కావస్తున్నా పేదవాడి సొంతింటి కల నెరవేరలేదన్నారు. పేదల సొంతింటి కల సాకారం కావాలంటే సబ్ కలెక్టర్ టిడ్కో గృహాలను సందర్శించి అర్హులైన లబ్ధిదారులకు వెంటనే ఇళ్లను ఇవ్వాలని కోరారు. నాయకులు తిప్పన్న, నాగరాజు, శ్రీనివాసులు ఉన్నారు.

లోకేష్ పాదయాత్రకు ఆంక్షలు సరికాదు
- ఆదోనిలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టే 'యువగళం' పాదయాత్రకు ప్రభుత్వం ఆంక్షలు పెట్టడం సమంజసం కాదని టిడిపి సీనియర్ నాయకులు మండిపడ్డారు. టిడిపి నియోజకవర్గ మాజీ ఇన్‌ఛార్జీ గుడిసె కృష్ణమ్మ, సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి, మాన్వి దేవేంద్రప్ప, సౌదీ రావూఫ్, బసాపురం రామస్వామి, రామచంద్ర, గుడిసె శ్రీరాములు ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని సిటీ ప్రెస్ కాంపౌండ్ నుంచి మున్సిపల్ రోడ్డు గుండా ప్రదర్శన నిర్వహించారు. ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లోకేష్ పుట్టినరోజు సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఏడాదికోసారి జాబ్ క్యాలెండర్ విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేసి నిరుద్యోగులకు అండగా ఉంటామని అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట మార్చారని తెలిపారు. యువత ఉపాధిని గాలికి వదిలేసి నిరుద్యోగులుగా మారుస్తూ, వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారని చెప్పారు. యువతకు అండగా ఉండేందుకే, సమస్యలు తెలుసుకునేందుకే లోకేష్ ఈనెల 27 నుంచి యువగళం పాదయాత్ర చేపట్టనున్నారని తెలిపారు. ఆ యాత్రకు వస్తున్న ప్రజా స్పందన చూసి ప్రభుత్వం భయపడి పోలీసులను అడ్డుపెట్టుకొని రూట్ మ్యాప్, ఎంతమంది హాజరవుతున్నారు, వారి వివరాలు ఇవ్వాలని ఆంక్షలు విధించడం సమంజసం కాదని మండిపడ్డారు. తమ ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి నిర్వహించిన ప్రజా సంకల్ప యాత్రకు ఎలాంటి ఆంక్షలూ పెట్టలేదన్న సత్యాన్ని గమనించాలని తెలిపారు. ప్రజలను కలిసే నాయకులకు పోలీసు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చెప్పారు. ప్రభుత్వ విధానాల పట్ల ప్రజల్లో వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. యువగళం పాదయాత్ర ఆదోని మీదుగా సాగుతుందని, ఆ నేపథ్యంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేయాలని, లేకపోతే ప్రజాగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నాయకులు వి.ఎం.గోపాల్, సోమశేఖర్ రెడ్డి, కారుమంచప్ప, నాగరాజు, మురళీ, హునూరు మల్లేశప్ప, అంజి, మాజీ సర్పంచి గోవిందు, రమేష్, రాయ నగర్ విజయ్ పాల్గొన్నారు.

ప్రదర్శన నిర్వహిస్తున్న టిడిపి నాయకులు

రైతులకు పరిహారమివ్వాలి
- సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు రైతుసంఘం ధర్నా

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలో టిడ్కో ఇళ్ల కోసం భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని నాయకులు కోరారు. సోమవారం రైతు సంఘం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు బాధిత రైతులతో ధర్నా నిర్వహించారు. అనంతరం సమస్యలతోనే కూడిన వినతిపత్రాన్ని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్‌కు అందజేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు, సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మన్న మాట్లాడారు. పేదల ఇళ్ల కోసం త్యాగం చేసి పంటలు పండుతున్న భూములను ప్రభుత్వానికి ఇచ్చారని తెలిపారు. ఇలాంటి రైతులకు నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వాలు నిర్లక్ష్యం వహించడం సరైనది కాదని చెప్పారు. ప్రస్తుత భూముల ధరలకు అనుగుణంగా భూములు ఇచ్చిన రైతులకు ఎకరాకు రూ.50 లక్షల నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

ఘనంగా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-ఆలూరు

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను ఆలూరులో ఘనంగా నిర్వహించారు. సోమవారం ఆలూరు టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా సుజాతమ్మ మాట్లాడారు. రాష్ట్రంలో టిడిపికి పెరుగుతున్న ఆదరణ, జనసందోహాన్ని చూసి ఓర్వలేక చీకటి జిఒ తెచ్చి వైసిపి వంకర బుద్ధి చూపించిందని మండిపడ్డారు. లోకేష్ యువగళం పాదయాత్రకు ఎన్ని ఆంక్షలు పెట్టినా పాదయాత్ర జరుగుతుందన్నారు. టిడిపి నాయకులు సి.నారాయణరెడ్డి, మోహన్ రాజు, నర్సప్ప, భాస్కర్, చంద్రశేఖర్, కొమ్ము రామాంజి, గూళ్యం రామాంజనేయులు, సూరి, మహేష్, ముద్దరంగన్న పాల్గొన్నారు. **ఆదోని** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు లోకేష్ పుట్టినరోజు వేడుకలు జరిగాయి. భారీ కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. రంగస్వామి నాయుడు, సిద్ధార్థ నాయుడు, మారుతి నాయుడు, ప్రణీత్, నాయకులు బుద్ధారెడ్డి, అప్సర్ బాష, కృష్ణారెడ్డి, తిమ్మప్ప, రంగన్న, వెంకటేష్, రాజు, శ్రీనివాస్ ఆచారి, మల్లికార్జున్ రెడ్డి, శాంతి పాల్గొన్నారు. **దేవనకొండ** పట్టణంలోని టిడిపి కార్యాలయంలో టిడిపి ఆలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జీ కోట్ల సుజాతమ్మ ఆదేశాల మేరకు టిడిపి మండల నాయకుల ఆధ్వర్యంలో లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. మాజీ సర్పంచులు బడి గింజల రంగన్న, ఉచ్చీరప్ప, దేవనకొండ సర్పంచి భర్త మాల బండ్లయ్య, టిడిపి నాయకులు ఆకుల వీరేష్, మలకన్న, రాజా సాహెబ్, పెద్దయ్య, మస్తాన్, రామాంజనేయులు, పిఎస్.రెహమాన్, బాలరంగడు, మోదిన్ సాబ్, షేక్షావలీ, డిష్ సుభాన్, లడ్డన్న, సుభాన్, గోపాల్ గౌడ్, తలమారి సర్పంచి రాజు పాల్గొన్నారు. **మంత్రాలయంలోని** పరిమళ ప్యారడైజ్ వద్ద కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. యువగళం పాదయాత్ర గోడపత్రికను విడుదల చేశారు. తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, కోసిగి మండల కన్వీనర్ జ్ఞానేష్, తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి పన్నగ నాగశయన స్వామి, భరద్వాజ్ శెట్టి, మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, ఎంపిటిసి వెంకటేష్, మేకల నరసింహులు, టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు రామచంద్ర నాయుడు, ఐ టిడిపి నాయకులు భూంపల్లి నీలకంఠ, లక్ష్మారి చిదానంద, బసలదొడ్డి కృష్ణ, దుద్ది నాగేష్, హనుమంతు, చెన్నకేశవ పాల్గొన్నారు.

ఆలూరులో సుజాతమ్మ ఆధ్వర్యంలో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఆదోనిలో కేక్ కట్ చేసి సంబరాలు చేసుకుంటున్న టిడిపి నాయకులు

దేవనకొండలో...

మంత్రాలయంలో...

Missing Document

This is to certify that K.Ranganna S/o Late Kallupothula Narasappa, R/o H.No.24/308, Karvanpet, Adoni has sent his petition through Meeseva stating that he lost his original Registered Sale deed Document No.9449/2016 dated 03.11.2016 and registered Sale deed Document No.1900/2013 Dated 19.03.2013, on 10.12.2022 while he was travelling on his motor cycle going to arts college bus stop from his house and searched surrounding but in vain. On 15-12-2022 the applicant came to the P.S along with Meeseva Application bearing No.MLD012200271020 dt: 15-12-2022. In This connection all possible efforts were made to trace out the above said Regd, documents but in vain.On receipt of the complaint, efforts were made to trace out the Missing/Lost Title Deed, but could not be traced.Note: This document should not be used for any fraudulent purpose.

CITATIONIN THE COURT OF HON'BLE III ADDL. SR. CIVIL JUDGE AT: RAICHURE. E.P.No.85/2011

Syed Khasim dead by L.Rs.

V/S

Syed Jaffar Hussain Dead by L.Rs.

To,

J.Dr.: 1 (b)(vii) Shamshad Begum W/o Farooq, Age Major, Oce: House wife, R/o Havanpet, Dhobiwada, Adoni, Dist Kurnool (A.P).

WHEREAS, the above named L.Rs. of Decree Holder had filed an Application before the Hon'ble court permitting the decree holders to bring the L.Rs. of J.Dr. No. 1(a) and 1(b) record in the above case.

You are hereby summoned to appear before this Hon'ble court in person or by a pleader duly instructed and able to answer all material question relating to the above suit or who shall be accompanied by some person able to answer all such question on 08-03-23 at 11.00 A.m. to answer the same and as the day fixed for the final disposal of the petition, you must be prepared to produce on that day all the witnesses upon whose evidence and all the documents upon which you intend to rely in support of your evidence.

Take notice that, in default of your appearance on the day before mentioned the suit will be heard and determined in your absence.Given under my hand and seal of the court this 21 day of January 2023.

//By order of the Court //

C.Raghavendra,
Advocate,
Raichur.

Chief Ministerial Officer,
III Addl.Sr Civil Judge court,
Raichur.

కర్నూలులో విద్యార్థుల ప్రదర్శన

నేతాజీ జీవితం స్ఫూర్తిదాయకం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

నేతాజీ జీవితం స్ఫూర్తిదాయకమని లలిత కళా సమితి అధ్యక్షులు పత్తి ఓబులయ్య అన్నారు. సోమవారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ కమిటీ ఆధ్వర్యంలో కోట్ల విజయభాస్కర్ రెడ్డి కూడలి వద్ద నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ 126వ జయంతి ర్యాలీ నిర్వహించారు. ముందుగా నేతాజీ చిత్రపటానికి పత్తి ఓబులయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ కమిటీ సభ్యులు తేజోవతి, ఎఐడిఎస్‌ఓ నాయకులు మల్లేష్, అఖిల్, సక్రప్ప, ఎఐఎంఎస్ఎస్ సిటీ సెక్రటరీ ప్రియాంక, సంధ్య, సుజాత పాల్గొన్నారు

పలువురు అధికారులకు షోకాజు నోటీసులు

ప్రజాశక్తి కర్నూల్ కలెక్టరేట్

స్పందన కార్యక్రమానికి 10.30 గంటల లోపు హాజరు కాని మండల స్థాయి అధికారులకు జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వర రావుషోకాజ్ నోటీసులు జారీ చేశారు. అందులో డిఆర్డిఎ శాఖకు సంబంధించి 13 మంది ఎపిఎంలకు, ఐసిడిఎస్ శాఖకు సంబంధించిన ఆరుగురు సిడిపిఓలకు, జిల్లా పరిషత్ శాఖ కు సంబంధించి ఆరుగురు ఎంపిడిఒలకు, విద్యా శాఖకు సంబంధించి 8 మంది ఎంఇఒలకు, వ్యవసాయ శాఖ కు సంబంధించి ఐదురుగు మండల వ్యవసాయ అధికారులకు, పంచాయతీ రాజ్ శాఖ కు సంబంధించి 8 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు, ఆర్ డబ్ల్యుఎస్ శాఖకు సంబంధించి 10 మంది అసిస్టెంట్ ఇంజనీర్లకు, హౌసింగ్ శాఖకు సంబంధించి ఏడుగురు అసిస్టెంట్ ఇంజనీర్లకు షోకాజ్ నోటీసులు జారీ అయ్యాయి.

గ్రంథాలయ సభ్యత్వం వికాసానికి మార్గదర్శకత్వం

ప్రజాశక్తి-పత్తికొండ

గ్రంథాలయాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ వలీ గ్రంథాలయాధికారి రాజ్ కుమార్ అన్నారు. సోమవారం పత్తికొండ మన్రోపేట బాలికల ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థినీ విద్యార్థులకు గ్రంథాలయం ప్రాముఖ్యతను వివరించి వారి చేత గ్రంథాలయ సభ్యత్వం చేయించారు. అనంతరం ఎంఇఒ మస్తాన్ వలీ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండి గ్రంథాలయానికి అలవాటు కావడం వల్ల విద్యార్థుల్లో క్రమశిక్షణ అలవాటై విజ్ఞానం పెరిగి భవిష్యత్తులో ఉన్నతమైన పౌరులుగా ఎదిగేందుకు పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులు అయ్యే అవకాశాలు మెరుగయ్యేందుకు గ్రంథాలయాలు ఎంతో సహాయపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాసిం విద్యార్థులు పాల్గొన్నారు.

జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్రకార్యదర్శిగా బోయ క్రాంతి నాయుడు ఎన్నిక

ప్రజాశక్తి-పత్తికొండ

హైదరాబాదు కేంద్ర కార్యాలయంలో రాజ్యసభ ఎంపి,జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య ,బోయ క్రాంతి నాయుడును జాతీయ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. క్రాంతి నాయుడు మాట్లాడుతూ తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శి బాధ్యతలను అప్పగించినందుకు హర్షం వ్యక్తం చేశారు. రానున్నరోజుల్లో బిసి సంక్షేమ సంఘం కోసం రాజాధికారం కోసం చట్టసభల్లో బిసి రిజర్వేషన్ కోసం కృషి చేస్తానని తెలిపారు.

దళిత సంక్షేమ పథకాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి - మద్దికెర

దళితులకు రాజ్యాంగబద్ధంగా రావాల్సిన స్వయం ఉపాధి సంక్షేమ పథకాలకు ప్రభుత్వాలు న్యాయబద్ధంగా నిధులు కేటాయించి దళితుల అభివృద్ధికి తోడ్పాటు కల్పిస్తున్నప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం దళిత సంక్షేమ పథకాలను పెడచెవిన పెట్టి 31 దళిత సంక్షేమ పథకాలను రద్దుపరిచి నిధులు మంజూరు చేయకుండా దళితుల నిధులను దారిమళ్లించి వైసిపి భరోసా, వైఎస్ఆర్ ఆసరా, అమ్మఒడి, నేతన్న నేస్తం, జగనన్న వసతి, జగనన్న దీవెన జగనన్న కానుక వంటి నవరత్నాల పథకాలకు దళితుల నిధులను వేల కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి దళితులకు మోసం చేయడం భావ్యం కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 31 దళిత సంక్షేమ పథకాలను పునప్రారంభించి నిధులు మంజూరు చేసి అభివృద్ధికి తోడ్పాటు కల్పించాలని ఎంఆర్‌పిఎస్ మండల అధ్యక్షుడు ఆనంద్ కుమార్ మాదిగ సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఎంఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వరయ్య మాదిగ, యువసేన అధ్యక్షుడు రాంబాబు మాదిగ, దేవేంద్ర మాదిగ, రమేష్ మాదిగ తదితర ఎంఆర్‌పిఎస్ నాయకులు పాల్గొన్నారు.

ధర్నాలో ప్రసంగిస్తున్న వి.రాంభూపాల్

544-డి రోడ్డు నిర్వాసితుల ధర్నా

- **2023 ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్**

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

544-డి జాతీయ రహదారి విస్తరణలో భాగంగా భూములు, ఇళ్లు కోల్పోతున్న తమకు 2023 ధరల ప్రకారం పరిహారం చెల్లించాలని డిమాండ్ చేస్తూ సోమవారం అనంతపురం కలెక్టరేట్ వద్ద నిర్వాసితులు ధర్నా చేశారు. 544 డి రోడ్డు నిర్వాసితుల సంఘం, రైతు సంఘం ఆధ్వర్యాన ఈ కార్యక్రమం చేపట్టారు. భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షులు వి.శివారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు వి.రాంభూపాల్, ఎపి రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఆర్.చంద్రశేఖర్‌రెడ్డి, ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి ఎం.బాలరంగయ్య, కెవిపిఎస్ రాష్ట్ర అధ్యక్షులు ఓ.నల్లప్ప మాట్లాడుతూ... 544 డి జాతీయ రహదారి అనంతపురంలోని పాములాయి నుంచి గుంటూరు వరకు 417 కిలో మీటర్ల మేర నిర్మాణ జరుగుతోందని తెలిపారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాలో భోగసముద్రం వరకు 69 కిలోమీటర్ల మేర జరుగుతున్న రోడ్డు నిర్మాణంలో 65 ఎకరాల భూమి, 400 ఇళ్లను ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. ఈ పనుల కోసం 2017లో నోటిఫికేషన్ విడుదల చేసిందన్నారు. 2019లో భూములు, ఇళ్లకు నష్టపరిహారం ప్రకటించి చెల్లించలేదని తెలిపారు. ప్రస్తుతం 2019 నాటి ధరల ప్రకారం పరిహారం ఇస్తామంటూ ప్రభుత్వం ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. 2019లో సెంటు భూమి రూ.60 వేలు ఉండేదని, ఇప్పుడు రూ.3 లక్షలకుపైబడి పెరిగిందని తెలిపారు. పెరిగిన ధరలను పరిగణలోకి తీసుకోకుండా పాత ధరలతోనే పరిహారం ఇస్తామనడం సరికాదన్నారు. అధికారులు, ప్రభుత్వం దీనిని గుర్తించి రోడ్డు విస్తరణలో ఇళ్లు, భూములు కోల్పోయిన ప్రజలకు 2023 ధరల ప్రకారం న్యాయమైన నష్టపరిహారం చెల్లించాకే పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. పరిహారంతో పాటు ఐదు సెంట్ల స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. అనంతరం ఆర్‌డిఓ మధుసూదన్‌కు వినతిపత్రం అందజేశారు. సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి న్యాయం జరిగే విధంగా చర్యలు తీకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు : కాటసాని రాంభూపాల్‌రెడ్డి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందిస్తున్నామని ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన ఆధ్వర్యంలో కల్లూరు మండలం, కొంగణపాడు గ్రామంలో గడప, గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే గ్రామంలోని ప్రతీ గడపకు వెళ్లి రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న జనరంజక పాలన, అవినీతి రహిత పాలన గురించి ప్రజలకు వివరిస్తూ జగనన్న ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం గ్రామంలో నిర్మించిన సచివాలయం, వ్యవసాయ ఉత్పత్తుల నిల్వ నూతన భవనాలను పూజా కార్యక్రమం ద్వారా ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి ప్రారంభించారు. కల్లూరు మండల జడ్‌పిటిసి ఆల ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి శారద, కొంగణపాడు గ్రామ సర్పంచి సువర్ణమ్మ, కల్లూరు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ గడ్డం కేశవరెడ్డి, లక్ష్మన్న, కర్నూలు కెడిసిసి బ్యాంక్ డైరెక్టర్ కల్లా వెంకట రమణారెడ్డి, పెద్దపాడు శ్రీధర్ రెడ్డి, సల్కాపురం సర్పంచ్ మద్దిలేటి, కార్పొరేటర్ దండు లక్ష్మీకాంత్ రెడ్డి, వైసీపీ నాయకులు పెద్ద టేకురు హనుమంతు రెడ్డి, సత్యం రెడ్డి, ఉలిందకొండ రమణారెడ్డి, పుసులూరు రామకృష్ణారెడ్డి, నారాయణ, నారాయణరెడ్డి, ఈశ్వరయ్య, ఎకె.రామిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వరప్రసాద్ రెడ్డి, ఎల్ల నాగయ్య, తెలుగు లక్ష్మన్న, బోయ తిమ్మన్న, అధికారులు ఎంపిడిఒ రమణమూర్తి, అగ్రికల్చర్ ఎడి.సాలిరెడ్డి, ఎఇ ఆచ్యు తానందరెడ్డి, శ్రీనాథరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, నాగార్జున, ప్రభావతమ్మ, ,సచివాలయ సిబ్బంది, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

బాలికల రక్షణ, అభివృద్ధికి కృషి

గార్గేయపురం పిహెచ్‌సి వైద్యులు విజయలక్ష్మి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

పోస్టర్‌ను విడుదల చేస్తున్న డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డాక్టర్ విజయలక్ష్మీ

బాలికల సంరక్షణకు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్ అన్నారు. సోమవారం గార్గేయపురం జిల్లా పరిషత్ ప్రాథమిక ఉన్నత పాటశాలో బేటి బచావో - బేటి పడావో కార్యక్రమం నిర్వహించారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్, ప్రవీణ్ కుమార్ పాల్గొని విద్యార్థినిలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ నెల 24న నిర్వహించే జాతీయ బాలిక దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం ప్రస్తుత సమాజంలో కొంతమంది ఇప్పటికే వివక్ష చూపుతున్నారని. బాలిక పుట్టడంలో వివక్ష, పెంపకంలో వివాహ విషయంలో వివక్ష చూపుతున్నారని తెలిపారు. ప్రస్తుత కాలంలో బాలురతో సమానంగా బాలికలు విజయాలు సాధిస్తున్నారన్నారు. స్త్రీ లేకపోతే గమనం లేదని, స్త్రీ లేకపోతే సృష్టి లేదని, స్త్రీ లేకపోతే జీవం లేదని అన్నారు. అందుకే ఆడపిల్లలను రక్షించుకుందాం ఎందుకంటే అమ్మ కోసం, సోదరి కోసం, భార్య కోసం, భవిష్యత్తు కోసం, ఆడపిల్లలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదువు నిద్దాం అనే నినాదాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని కోరారు. బాలికకు పోశాకాహారం లేకపోవడం వలన రక్తహీనత చోటు చేసుకుంటుందని, బాలికల్లో ఎదుగుదలతో పాటు వచ్చే మార్పులు, శారీరక ఆరోగ్య సమస్యలు, వ్యక్తిగత పరిశుభ్రత ఆవశ్యకత, బాలికలు రక్షణ కోసం తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించినారు. బేటి బచావో బేటి పడావో పోస్టర్లను ప్రాథమిక ఆరోగ్య కేంద్ర - వైద్యాధికారిని డాక్టర్ విజయలక్ష్మి , హెడ్ మాస్టర్ వెంకటరాముడు ఎంహెచ్ ఇఒ వెంకటరమణ తో కలిసి డాక్టర్ ప్రవీణ్ కుమార్ ఆవిష్కరించారు.

పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదుకు కోర్టు ఆదేశం

ప్రజాశక్తి-కర్నూలు లీగల్

నంద్యాల జిల్లా బేతంచర్ల మండలం బుగ్గానపల్లె తండాకు చెందిన గిరిజన మహిళపై దాడి చేసి ఆమెను కాళ్లతో చేతులతో కొట్టి గాయపరిచి, కులం పేరుతో అసభ్యకర పదజాలాలతో దూషించడమే గాక ఆమెపై అక్రమ కేసు బనాయించారని బేతంచెర్ల ఎస్ఐ శ్రీనివాసులు, పోలీస్ కానిస్టేబుల్ జనార్ధన్ హోంగార్డు అశోకులపై కర్నూలు జిల్లా ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక న్యాయస్థానంలో ఫిర్యాదు నమోదయింది.

ఫిర్యాది మెగావత్ పెద్దక్క భాయ్ బుగ్గానిపల్లె తండాలో ప్రధాన రహదారి పక్కన టీ కొట్టు ద్వారా జీవనం చేస్తుంది. 2022 జనవరి 10న ఉదయం నాలుగు గంటల సమయంలో బేతంచర్ల ఎస్ఐ శ్రీనివాసులు తన సిబ్బందితో ఆమె టీ కొట్టుకు వచ్చి నాటు సారా విక్రయిస్తుందని ఆరోపణతో పోలీస్ స్టేషన్ రావాలని పిలిచారు. తనకు చిన్న పాప ఉందని మహిళా పోలీసులు లేకుండా రానని తెలిపింది. ఉదయం పోలీస్ స్టేషన్ వస్తానని ఎంత చెప్పినా వినకుండా ఆమెను పోలీస్ స్టేషన్ తీసుకెళ్లి పైపుతో కొట్టినట్లు , కులం పేరుతో దూషించినట్లు కోర్టుకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొనగా న్యాయస్థానం కేసును విచారించి న్యాయమూర్తి వారిపై కేసు నమోదుకు ఆదేశాలు జారి చేశారు.

ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

కర్నూలులో ఐ.టిడిపి కర్నూలు టీమ్ ఆధ్వర్యంలో

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

ఐ.టిడిపి కర్నూలు టీమ్ ఆధ్వర్యంలో: టిడిపి జిల్లా పార్టీ కార్యాలయంలో సోమిశెట్టి వెంకటేశ్వర్లు, టిడిపి ఎమ్మెల్సీ అభ్యర్థి భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఐ.టిడిపి కర్నూలు పార్లమెంట్ అధ్యక్షుడు తిలక్ గట్టు, నియోజకవర్గ అధ్యక్షుడు మంద అఖిల్ ముఖ్య అతిథులుగా హాజరై కేక్ కట్ చేసి నారా లోకేష్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

ఓర్వకల్లు మండలం హుస్సేనాపురంలో రక్తదాన శిబిరం

ఓర్వకల్లు మండలంలో: ఓర్వకల్లు మండలం హుస్సేనపురంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ముందుగా కార్యకర్తలు నాయకులతో కలిసి మాజీ ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కేక్ కట్ చేసి జన్మదిన శభాకాంక్షలు తెలిపారు.

గూడూరులో స్థానిక గొల్ల వీధిలో ఉన్న బీరప్ప స్వామి దేవాలయంలో నారా లోకేష్ పేరు మీద అర్చన చేసి దేవాలయంలో 51 కొబ్బరికాయలు కొట్టి అర్చన కార్యక్రమం చేపట్టారు. కర్నూల్ పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి చరణ్ కుమార్ మాట్లాడుతూ ఈనెల 27న తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్రను విజయవంతం చేయాలని కార్యకర్తలకు సూచించారు. స్థానిక టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వత్తికొండలో.... లోకేష్ జన్మదిన వేడుకలను

పత్తికొండలో

పత్తికొండ టిడిపి కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు ,కార్యకర్తలకు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి బత్తిన వెంకట్రాముడు , జిల్లా ఉపాధ్యక్షులు సాంబశివరెడ్డి, రాష్ట్ర బిసి సెల్ నాయకులు రామానాయుడు పాల్గొన్నారు.

బి తాండ్రపాడులో..........

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్: కర్నూలు మండలం బి తాండ్రపాడు గ్రామంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలను సర్పంచి ఆకుపోగు జయన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఎంపిటిసి మద్దిలేటితోపాటు పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలతో కలిసి కేకును కట్ చేశారు.

రోడ్డు భద్రత నియమాలతో సురక్షిత ప్రయాణం

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే సురక్షితంగా ప్రయాణం సాగించవచ్చని పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. కర్నూలు నగరంలో 34వ జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సంధర్భంగా కర్నూలు రోడ్డు రవాణా శాఖ డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ కె.శ్రీధర్ ఆధ్వర్యంలో 6,వ రోజు రోడ్డు భద్రత వారోత్సవాలు కొనసాగుతున్నాయి, సోమవారం కోడుమూరు రోడ్డు లోని లారీ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ కార్యాలయంలో రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పాణ్యం ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతిఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. డ్రైవర్లు మద్యం తాగి వాహనాలు నడపొద్దని డ్రైవర్లను ఎమ్మెల్యే కోరారు. రోడ్డు సేఫ్టీ వారోత్సవాలలో రోడ్డు భద్రత పై ప్రజలకు పూర్తిగా అవగాహన కలిగి ఉండి సురక్షితంగా గమ్యాలకు చేరుకోవాలన్నారు. ప్రతి వాహనదారుడు వాహనానికి తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. ఫిట్నెస్ సమయాల్లో నకిలీ ఇన్సూరెన్స్‌ను గుర్తించాలని మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్లకు కాటసాని రాంభూపాల్ రెడ్డి సూచించారు. డిటిసి కె.శ్రీధర్ మాట్లాడుతూ, ప్రమాదాల నియంత్రణకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నమని, డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ తెలిపారు. హెల్మెట్ రక్షణ కవచం లాంటిదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని, నాలుగు చక్రాల వాహనదారులు తప్పనిసరిగా సీటు బెల్టు ధరించి వాహనాలు నడపాలన్నారు. లేకపోతే ఎంవిఐ యాక్టు ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ ఆధ్వర్యంలో అమీలియో హాస్పిటల్ డాక్టర్ల సహకారంతో ఉచిత మెడికల్ క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లారీ డ్రైవర్లు ఆటో డ్రైవర్లు ప్రజలు పాల్గొన్నారు. ఈ మెడికల్ క్యాంపులో బిపి షుగర్ పరీక్షలు ఇజిసి, కంటి పరీక్షలు డాక్టర్లు చేశారు. అమీలియో హాస్పిటల్ డాక్టర్లను సిబ్బందిని డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీవో రమేష్, ఎంవిఐ లు ఆర్టిఏ కానిస్టేబుల్లు, హోంగార్డులు, లారీ డ్రైవర్లు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డి , వేదికపై ఆర్‌టిఎ అధికారులు

వినతులు స్వీకరిస్తున్న మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు

కార్పొరేషన్ స్పందనకు 7 వినతులు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు మున్సిపల్ కార్పోరేషన్ హాలులో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి ఏడు వినతులు వచ్చాయని నగర పాలక సంస్థ డిప్యూటీ కమిషనరు ఎస్‌వి.రమాదేవి, అర్జీలను పరిశీలించి వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. అందులో ప్రధానంగా నాగిరెడ్డి రెవిన్యూ కాలనీ వాసులు ప్రేమసాగర్ ,ఇతరులు తమ కాలనీలోని మునిసిపల్ పార్కును మరమ్మతు చేయించాలని, కాలనీకి నీటి సరఫరా వ్యవధి పెంచాలని కమిషనర్‌ను కోరారు. సోమిశెట్టి నగర్ కు చెందిన మురుగు నీటి కాలువ బ్లాక్ అయిన కారణం చేత మురుగు నీరు మొత్తం తన ప్లాటులో చేరుతున్నదని, దీనివల్ల తమ భవన నిర్మాణము చేసుకొనుటకు కష్టముగా మారిందని వీలైనంత త్వరగా ఈ సమస్య పరిష్కరించాలని జగదీశ్వర రెడ్డి అభ్యర్థించారు. ఫోర్త్ క్లాసు ఎంప్లాయిస్ కాలనీకి చెందిన నాగరాజు, ఇతరులు తమ వీధికి సరియైన రోడ్లు, డ్రెయనేజీ , మంచి నీటి సరఫరా, పార్కులు , పారిశుధ్య వ్యవస్థ లేనందున, వీలైనంత త్వరగా వీటిని తమకు కేటాయించి సహాయ పడాలని కోరారు. వాసవి నగర్‌రే చెందిన లక్ష్మణ్ తమ వీధికి రోడ్డు నిర్మాణానికి అనుమతి వచ్చినా ఇంకా రోడ్డు పనులు ప్రారంభించలేదన్నారు. రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేయాలని అభ్యర్థించారు. వాసవి నగర్ , రిచ్మండ్ విల్లాస్‌కు చెందిన హీరాలాల్, ఇతరులు తమ కాలనీకి తాగు నీటి సౌకర్యం లేనందున తమ కాలనీ వాసులు తీవ్ర అనారోగ్యాలకు గురి అవుతున్నారని, వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు.మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఒలింపిక్ సంఘ ఎన్నికల్లో ఫేక్ సంఘాలకు తావు లేదు

ప్రజాశక్తి-కర్నూలు స్పోర్ట్స్

రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని జిల్లాల్లో జరిగే జిల్లా ఒలంపిక్ సంఘాల ఎన్నికల్లో ఫేక్ , బినామీ , కోర్ట్ , పోలీస్ కేసులు ఉన్న ప్రతినిధులు అనర్హులని రాష్ట్ర ఒలింపిక్ సంఘం కార్యదర్శి ఆర్.పురుషోత్తం ఉత్తర్వులు జారీ చేశారని ఫిబ్రవరి 5 న జిల్లాలో జరిగే ఎన్నికల వివరలను జిల్లా ఒలంపిక్ అడ్ హాక్ కమిటీ చైర్మన్ కె యి ప్రభాకర్. సంఘం సభ్యులుకు దిశా నిర్దేశం చేశారు. క్రీడలలో సచ్చిలురుగా వుంటూ క్రీడా సంఘాలను సమన్వయ పరచే వారిని గుర్తించి ఎన్నికలను నిర్వహించాలని జిల్లా ఒలింపిక్ ఆడ్ హాక్ కమిటి చైర్మన్ కె యి ప్రభాకర్ తెలిపారన్నారు. వయసు పై బడిన వారు ఒలింపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శు గా ఎన్నికల్లో పోటీ చేయకూడదని గత ఎన్నికల్లో పోటీ చేసి న వారు సైతం పోటీ చేయరాదన్నారు. ఫేక్ సర్టిఫికెట్ దందాలను చేసే సంఘాలు , క్రీడల పరంగా పోలీస్ కేసులు , కోర్ట్ కేసులో ఉన్న క్రీడా ప్రతినిధులు పోటీలో ఉండరాదని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు క్రీడా సంఘాల్లో ఉండ రాదని, అలాంటి వారు ఒలింపిక్ సంఘం అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికల పోటీలో ఉండటానికి వీలు లేదన్నారు. ఒకటి కంటే ఎక్కువ క్రీడా సంఘాలు ఉన్నవారు , బినామీ క్రీడా సంఘాలు నడుపుతున్న వారు పోటీకి అనర్హులని అన్నారు గుర్తించిన జిల్లాక్రీడా సంఘంలో సభ్యులుగా లేని వారు అన్నర్హులన్నారు. గత టర్మ్ లో ఎన్నికైన వారు ఉంటే ఈ మారు అసలు ఉండటానికి వీలు లేదన్నారు. జిల్లాలో రెండు టర్ములకన్నా ఎక్కువ పదవిలో కొనసాగిన వారు కూడా ఉండకూడదన్నారు. కార్యదర్శి రెండు టర్ములు ఉన్నవారు అధ్యక్షునిగా మూడు టర్మ్‌లు కొనసాగే అవకాశం లేదన్నారు. రెండు సార్లు కార్యదర్శి గా ఉండి వెంటనే ఏ పదవిలో పోటీ చేయకూడదని స్పష్టగా నియమనిబంధనలను వెల్లడించారు. ఒక క్రీడలో కొనసాగే వారు ఇంకొక క్రీడలో అధ్యక్షునిగా కార్యదర్శిగా, ట్రెజరర్‌గా ఉండటానికి వీలు లేదన్నారు. ఒలంపిక్ ఎన్నికల్లో పాల్గొనేవారు స్పోర్ట్స్ కోడ్ , ఎన్ ఎస్‌డిసిబి 2011 కోడ్ ప్రకారం ఎన్నికలు జరుపుకోవలసి ఉందన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్‌లో 23 క్రీడాంశాలను గుర్తించిందని, మరిన్ని క్రీడా సంఘంలను త్వరలో ప్రకటిస్తారని తెలిపారు. దానికి సంబంధించిన జిల్లా అసోసియేషన్లు ఓటింగ్ లో పాల్గొనవచ్చని అన్నారు.

అడవులలో ...గుట్టల్లో జగనన్న కాలనీ : సిపిఐ

ప్రజాశక్తి-వెల్దుర్తి

వెల్దుర్తి పట్టణంలో రెండు కిలోమీటర్ల దూరంలో జగనన్న కాలనీ ఉన్నందున నేటికీ పనులు పనులు ప్రారంభం కావడం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.జగన్నాథం, సిపిఐ వెల్దుర్తి మండల కార్యదర్శి టి.కృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం 11 గంటలకు జగనన్న కాలనీ పరిశీలిస్తూ కొండల్లో గుట్టల్లో అడవులలో ఇండ్ల పట్టాలు ఇవ్వడం అధికారులు పూర్తిగా విఫలమయ్యారని , తక్షణమే జగనన్న కాలనీ ప్రజలకు అనువైన స్థలాలు కేటాయించి పట్టాల పంపిణీ చేయాలని, లేని పక్షంలో లబ్ధిదారులందర్నీ కలుపుకొని పెద్ద ఎత్తున ఉద్యమానికి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు.

మూడున్నర సంవత్సరాలు అవుతున్నా జగనన్న కాలనీ పనులు ప్రారంభం కావడం లేదన్నారు. తక్షణమే ప్రజలకు అనువైన స్థలాలలో పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి గిరిబాబు మండల నాయకులు మాధవ్ కష్ణ బాలరాజు సేకార్దర్శి సహాయ కార్యదర్శి చిన్నమాదులు సిపిఐ నాయకులు ఎల్లప్ప, చిలిపికృష్ణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పార్కింగ్ ఫీజు వసూలు చేయరాదు

ప్రజాశక్తి -కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో సినిమా థియేటర్లు షాపింగ్ మాల్స్‌లో నిబంధనలు విరుద్ధంగా పార్కింగ్ వసూలు చేస్తున్నారని పలు ప్రజాసంఘాలు డిమాండ్ చేశాయి. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎక్కడ పార్కింగ్ ఫీజులను వసూలు చేయరాదని పేర్కొన్నాయి. సోమవారం జిల్లా రెవెన్యూ అధికారిని ప్రగతిశీల యువజన సంఘంజిల్లా కన్వీనర్ రమేష్ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం నగర ప్రధాన కార్యదర్శి రమణ, ఐఎఫ్‌టియు జిల్లా ఉపాధ్యక్షుడు రంగనాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్న సంబంధిత ఈ యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

జి - 20 పేరిట చెంచులపై దౌర్జన్యం సరికాదు

- **సిఎస్‌కు కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ లేఖ**

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ (విశాఖపట్నం)

విశాఖలో మార్చి నెలలో జరిగే జి - 20 సమావేశాలకు హాజరయ్యే ప్రతినిధులను ఆకట్టుకునేందుకు ప్రభుత్వం విశాఖలోని ఎస్ఆర్.నగర్‌లో ఉంటున్న చెంచులను తరిమికొట్టాలని చూడడం, దౌర్జన్యాలకు దిగడం సరికాదని కేంద్ర ప్రభుత్వ మాజీ కార్యదర్శి ఇఎఎస్.శర్మ పేర్కొన్నారు. ఈ మేరకు ఆయన సోమవారం ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్.జవహర్ రెడ్డికి లేఖ రాశారు. విఐపిలు నగరానికి వచ్చినప్పుడల్లా పేద కుటుంబాలను నిర్దాక్షిణ్యంగా తరిమికొట్టడం దారుణమని పేర్కొన్నారు. ఇది ఒక రకంగా మానవ హక్కుల ఉల్లంఘనే అవుతుందని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకుని చెంచులు, పేదలను ఇబ్బందులకు గురి చేయొద్దని కోరారు.

26 నుంచి ప్లాస్టిక్ ఫ్లెక్సీలు, ప్లాస్టిక్ కవర్లు నిషేదం

ప్రజాశక్తి-డోన్

ఈనెల 26 నుంచి ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, ఫ్లెక్సీలు నిషేదిస్తున్నట్లు డోన్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు ఒక ప్రకటనంలో పాల్గొన్నారు. డోన్ వ్యాపారులు, వినియోగదారులు ప్లాస్టిక్ కవర్లు, పేపర్లు, పెక్సీలను వాడరాదన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఇలాంటి చర్యలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత నగరంగా డోన్‌ను తీర్చిదిద్దుటకు అందరు సహకరించాలని కోరారు. నిబంధనలను ఉల్లఘిస్తే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ చట్టం-16 ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి

ఫిర్యాదులను స్వీకరిస్తున్న కలెక్టర్, జెసి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

స్పందన ఫిర్యాదులపై ప్రత్యేక దృష్టి సారించి ఎప్పటికప్పుడు పరిష్క రించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్తో పాటు జాయింట్ కలెక్టర్ టి.నిశాంతి, జిల్లా రెవిన్యూ అధికారి పుల్లయ్య తదితర అధికారులు జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన ద్వారా స్వీకరించిన ప్రజా ఫిర్యాదులపై వెంటనే స్పందించి ప్రత్యేక దృష్టితో నాణ్యతతోలి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క దరఖాస్తు బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండా నిర్ణీత కాల వ్యవధిలోగా పరిష్కరించేందుకు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అన్ని శాఖల్లో 34 దరఖాస్తులు రీఓపెన్ అయి పెండింగులో వున్నాయని... సంబంధిత అధికారులు, ఆర్డీవోలు, తహశీల్దార్లు ప్రత్యేక శ్రద్ధతో పరిష్కరించేందుకు దృష్టి సారించాలన్నారు. స్పందనలో 245 మంది అర్జీదారులు తమ సమస్యలపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కు దరఖాస్తులు సమర్పించారు. ఈ సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ వారు ఆదేశాలు జారీ చేశారు. జిల్లా రెవెన్యూ అధికారి బి. పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వండి..

- ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపండి - జిల్లా కలెక్టర్‌ను కలిసిన గిరిజనులు

కలెక్టర్‌తో మాట్లాడుతున్న గిరిజనులు పక్కన జెసి

అడవిలో జీవనం సాగిస్తున్న మమ్మల్ని ఊర్లోకి తెచ్చారు.. భూములు సాగు చేసుకుని జీవనం సాగించడానికి ప్రతి గిరిజనుడికి భూములు ఇస్తామని, ఇంటి స్థలాలు ఇస్తామని చెప్పారు.. మాకు భూములు ఇవ్వలేదు.. ఉండటానికి ఇల్లు ఇవ్వలేదు.. మేము ఎట్లా బతికేది.. సాగు చేసుకోవడానికి భూములు ఉండడానికి ఇల్లు ఇవ్వాలని చెంచుగూడాలకు చెందిన పలువురు గిరిజనులు జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామాన్‌కు మొరపెట్టుకున్నారు. మహానంది మండలం సుబ్బలక్ష్మి గూడెంతోపాటు పలు చెంచు గూడాలకు చెందిన గిరిజనులు సోమవారం నంద్యా లలోని కలెక్టర్ కార్యాలయానికి తరలివచ్చారు. స్పందన వద్దకు వచ్చిన గిరిజనులను జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్లు కలిసి వారి సమస్యలను విన్నారు. అనంతరం గిరిజనులు వారి సమస్యలను కలెక్టర్‌కు విన్నవించుకున్నారు. అడవుల్లో జీవిస్తున్న మమ్మల్ని 30 ఏళ్ల కిందట అడవుల్లో నుంచి బయటికి తీసుకొచ్చారని, ఇంతవరకు న్యాయం చేయలేదని తెలిపారు. అప్పట్లో కలెక్టర్లు గిరిజనులు సాగు చేసుకుని తాము జీవనం సాగించడానికి భూములు, ఉండటానికి ఇంటి స్థలం ఇస్తామని చెప్పారన్నారు. నేటికీ అవి అమలుకు నోచుకోలేదని, ఎన్నికల ముందు రాజకీయ నాయకులు వచ్చి అవిపిస్తాము ఇస్తామని చెప్తున్నారు కానీ మాకు న్యాయం చేయడం లేదని తెలిపారు. అందుకే తమకు న్యాయం చేయాలని చెంచుగూడెంలోని గిరిజనులందరు జిల్లా కలెక్టర్‌ను కలవడానికి వచ్చామన్నారు. స్పందించిన కలెక్టర్ త్వరలోనే మీకు న్యాయం చేస్తామని, మండలంలోని చెంచు గుడాలను సందర్శించి మీకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని వారికి హామీ ఇచ్చారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వం ధ్యేయం

- మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

లబ్ధిదారులకు బుక్‌లెట్‌ను అందజేస్తున్న రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి

ప్రజాశక్తి - డోన్

ప్రజా సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం డోన్ పట్టణంలోని 10వ సచివాలయం పరిధిలో 16 వార్డు నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వంలో లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు నేరుగా వారి అకౌంట్లోకి జమ చేయడం జరుగుతుంద న్నారు. డోన్ నియోజక వర్గంను తమ ప్రభుత్వంలో కనీవిని ఎరగని అభివృ ద్ధి చేశామన్నారు. ప్రతి పనిని ప్రజలకు శాశ్వతంగా ఉండిపోయే విధంగా చేసిన ఘనత వైసిపి ప్రభుత్వానిదే అన్నారు. ప్రజా సమస్యలను పరిష్కరిం చడమే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వెంకటరెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ వైస్ చైర్మన్ ఎస్ఎండి జాకీర్ హుస్సేన్,కమలాపురం సర్పంచ్ రేగటి అర్జున్ రెడ్డి,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు కుమ్మరిరాజు, కౌన్సిలర్లు రైల్వే నాగేంద్ర, కటిక వేణు,మహేశ్వర రెడ్డి,ఆర్ట్ రమణ, దారా హరినాథ్ రెడ్డి, పార్టీ నాయకులు కురు కుందు హరి,భాస్కర్,డంకేష్ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ : మండలంలోని నల్లగట్ల గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల నాని పాల్గొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి పథకాలను వివరిం చారు. ఈకార్యక్రమంలో ఆళ్లగడ్డ ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి ,నల్లగట్ల వైఎస్సార్సీపీ నాయకులు విజయ చంద్రారెడ్డి, భాస్కరరెడ్డి, సర్పంచ్ రామకృష్ణ, నాయకులు వెంకట సుబ్బారెడ్డి, రామోహన్ రెడ్డి ,రాజగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పారువేట ఉత్సవాలలో భాగంగా ఆదివారం రాత్రి యాదవాడ గ్రామం చేరుకున్న అహోబిలేసుని ఉత్సవ పల్లకికి ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి పూజలు చేశారు. గ్రామ నాయకులు నరసింహారెడ్డి, శంకర్ రెడ్డిల ఆహ్వానం మేరకు సోమవారం యాదవాడ చేరుకున్న ఎమ్మెల్యే గంగులకి అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం ఉత్సవ పల్లకికి ప్రత్యేక పూజలు చేశారు.


గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే

ఫిర్యాదులు పునరావృతం కాకుండా చూడండి

జిల్లా ఎస్‌పి కె.రఘువీర్ రెడ్డి

ఫిర్యాదు స్వీకరిస్తున్న జిల్లా ఎస్పీ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ఫిర్యాదుదారుల నుండి వచ్చిన సమస్యలను తక్షణమే పరిష్కరించి పోలీసు వ్యవస్థపై ప్రజలను నమ్మకం కలిగించాలని జిల్లా ఎస్పీ కే రఘు వీర్ రెడ్డి అన్నారు. నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి జిల్లా ఎస్పీ కె.రఘువీర్ రెడ్డి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను ఎస్పీ అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని ఆదేశించారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని స్పందన ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, స్పందన పిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారం చూపాలని ఆదేశించారు. స్పందనలో ఎక్కువగా సివిల్ తగాదాలు, అన్నదమ్ముల మధ్య ఆస్తి తగాదాలు, కుటుంబ కలహాలు, అత్తరింటి వేదింపులు మొదలగు ఫిర్యాదులు వచ్చాయి. స్పందన కార్యక్ర మంలో అడిషనల్ ఎస్పీ ఆర్.రమణ, ఎస్సీ /ఎస్టీ సెల్ డీఎస్పీ రామంజి నాయక్, దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ కల్పన పాల్గొన్నారు.

పంట గిట్టుబాటు ధరకు చట్టం చేయాలి

- రైతు సంఘం సంఘం డిమాండ్

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

ప్రజాశక్తి - డోన్

రైతులు పండించిన పంట గిట్టుబాటు ధరకై పార్లమెంట్‌లో చట్టం చేయాలని రైతు సంఘం (ఎఐకెఎస్) జిల్లా కార్యదర్శి రాజశేఖర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడులు డిమాండ్ చేశారు. సోమవారం డోన్ పట్టణంలోని స్థానిక సీఐటీయూ కార్యాలయంలో రైతు సంఘం మండల సమావేశం వెంకట్రాముడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యతిథులు గా రైతు సంఘం (ఎఐకెఎస్) జిల్లా కార్యదర్శి రాజశేఖర్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడులు హాజరయ్యారు. ఈ సందర్భ ంగా వారు మాట్లాడుతూ దేశంలో రైతులు అప్పుల ఊబిలో నుండి బయటపడి వ్యవసాయం చేసి బతకాలంటే స్వామినాథన్ కమిషన్ సిపారసులు అమలు చేయాలన్నారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలకై పార్లమెంట్‌లో చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ రంగం రోజు రోజుకు సంక్షోభంలో కురుకుపోతోందన్నారు. స్వామినాథన్ సూచనల ప్రకారం మద్దతు ధరల చట్టం తెస్తామని, వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామని అధికారంలోకి వచ్చిన పాలకులు ఇచ్చిన వాగ్దానాలను గాలికొదిలేశారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్ల శక్తులకు అప్పగించేందుకు అప్రజాస్వామీకంగా మూడు నల్ల చట్టాలను తెచ్చిన బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న 540 రైతు సంఘాలు ఐక్యమై నిర్బంధాలను ఎదుర్కొని ఏడాదిపాటు సాగిన ఉద్యమానికి తలొగ్గిన నల్ల చట్టాలను వెనక్కి తీసుకున్నదన్నారు. ఈ ఉద్యమ ఉపసంహారణ సందర్భంగా మద్దతు ధరల చట్టం తెస్తామని, విద్యుత్ సవరణ చట్టం నుండి వ్యవసాయ రంగానికి మినహాయింపు ఇస్తామని, ఉద్యమము సందర్భంగా రైతులపై పెట్టిన కేసులు ఉప సంహారిస్తామని హామీ ఇచ్చిన అమలు చేయాలన్నారు. రైతు సంఘాలతో చర్చించకుండా మద్దతు ధరల అంశం లేకుండా ఏకపక్షంగా తన అనుయాలతో కమిటీ వేయడం,విద్యుత్ సవరణ చట్టం యాదతదంగా పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టడం దుర్మారమైన ఆలోచన అని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ పాలనకు ప్రజలు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని అన్నారు. అనంతరం ట్రాక్టర్ ర్యాలీ పోస్టర్‌లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి కోయిలకొండ నాగరాజు, సిపిఎం సీనియర్ నాయకులు కొండన్న, సీఐటీయూ మండల అధ్యక్ష కార్యదర్శి రామాంజనేయులు,బాస్కర్ రెడ్డి, సీఐటీయూ పట్టణ కార్యదర్శి శివరాం, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు అబ్దుల్ రహిమాన్, అవాజ్ జిల్లా కార్యదర్శి అక్బర్ బాషా, నాగన్న, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం రైతు సంఘం మండల నూతన కమిటీ ఎన్నుకున్నారు. రైతు సంఘం మండల గౌరవ అధ్యక్షులుగా కోయిలకొండ నాగరాజు, మండల అధ్యక్షులుగా నాగ మద్దయ్య, ఉపాధ్యక్షులుగా రామానాయుడు, కార్యదర్శిగా వెంకట్రాముడు, సహాయ కార్యదర్శిగా చంద్రశేఖర్ రెడ్డి,కోశాధికారి సర్వేశ్వరయ్య, సభ్యులు తిమ్మారెడ్డి,లక్ష్మన్న, తిమ్మయ్య,మోహన్, రాజన్న ఆదినారాయణ రెడ్డి, శ్రీను,రామక్రిష్ణ, శివ,రవి, నారాయణలను ఎన్నుకున్నారు. **బండి ఆత్మకూర్ :** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ వ్యతిరేక విధానాలను రైతు సంఘాల సమన్వయ కమిటీ తీవ్రంగా ఖండించాలని కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి సుధాకర్ కోరారు. సోమవారం పార్నపల్లె గ్రామంలో సిఐటియు నాయకులు రత్నమయ్య రాజు పౌల్ రైతుల సంఘం మండల అధ్యక్షుడు నరసింహులు కౌలు రైతులతో కలిసి గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు వ్యతిరేక విధానాలపై ఒక సంవత్సరంపైన కిసాన్ మోర్చా ఢిల్లీ పరిసర ప్రాంతాల్లో ఆధ్వర్యంలో ఒక్క సంవత్సరం పాటు రైతాంగ సోదరులు జాతీయస్థాయిలో పోరాటం చేసి రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకునేల చేసిందన్నారు. ఈనెల 26న నంద్యాల జిల్లా కేంద్రంలో నిర్వహించే ట్రాక్టర్ల ర్యాలీలో రైతు సోదరులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. రత్నమయ్య, రాజు, నరసింహులు పాల్గొన్నారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

తాగునీటి కష్టాలు

- క్రిష్ణగిరిలో అవస్తులు

- పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - బనగానపల్లె

కాలిపోయిన మోటారు

మండలంలోని క్రిష్ణగిరి గ్రామంలో నెలరోజుల క్రితం మోటారు చెడిపోయి గ్రామ ప్రజలు తాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రు. గ్రామంలో 150 ఇండ్లు ఉన్నాయి. రెండు మోటార్ల ద్వారా గ్రామంలో తాగునీరు సరఫరా అవుతున్నాయి. నెల రోజుల క్రితం గ్రామంలోని పాఠశాల సమీపంలో ఉన్న మోటారు కాలిపోయింది. దీంతో గ్రామ చివర ఉన్న బోర్ మాత్రమే పనిచేస్తుంది ఈ బోరు నుండి ఉండు నీరు వస్తుండడంతో త్రాగడానికి పనికిరావని గ్రామ ప్రజలు తెలిపారు నెల రోజుల క్రితం మోటార్ చెడిపోయింది. ఈ విషయం గ్రామ పంచాయతీ అధికారులకు ఆరుడబ్ల్యూఎస్ అధికారులకు తెలిపిన పట్టించుకోవడంలేదని గ్రామ ప్రజలు వాపోతున్నారు. గత్యంతరం లేక తాము ఉండు నీరునే వడగట్టుకుని తాగుతున్నామని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించి తమ గ్రామంలో చెడిపోయిన బోరును రిపేరు చేసి తాగునీరు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

నకిలీ సీడ్స్‌తో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ఎకరాకు రూ.60 వేలు నష్టపరిహారం ఇప్పించాలి : సిపిఐ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నకిలీ సీడ్స్ పత్తి విత్తనాల వల్ల నష్టపోయిన రైతులకు ఎంపీ పోచా. బ్రహ్మానందరెడ్డి ఎకరాకు రూ.60 వేలు నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ, ఏపీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ, ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతు సంఘం కో కన్వీనర్ జీ. సోమన్న అధ్యక్షతన నిరాహార దీక్షలు చేపట్టారు. నిరాహార దీక్షలను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కే రామాంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా కే రామాంజనేయులు మాట్లాడుతూ నకిలీ విత్తనాల వల్ల నంద్యాల జిల్లా రైతులు నష్టపో యారని వారిని ప్రభుత్వం ఆదుకోవడం లేదన్నారు. నకిలీ విత్తనాలను ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి కంపెనీని సీజ్ చేసి ఆయన నుండి ప్రతి రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలలో సిపిఐ జిల్లా కార్యదర్శి. ఎన్. రంగ నాయు డు కన్వీనర్.ఏ. నారాయణ, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక్రుద్దీన్ ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి. మోటా రాముడు, సీపీఐ పట్టణ కార్యదర్శి కే ప్రసాద్‌లి ఆళ్లగడ్డ మండల కార్యదర్శి భాస్కర్. ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏ సుబ్బరాయుడు, ఏఐవైఎఫ్ జిల్లా కార్య దర్శి నాగరాముడు, ఏఐఎ స్ఎఫ్ జిల్లా కార్యదర్శి ధనంజయుడు, ఏఐఎస్ఎఫ్ నంద్యాల జిల్లా ఉపాధ్య క్షులు సురేష్, సిపిఐ జిల్లా సమితి సభ్యులు. ఆర్ సామేలు, గోస్పాడు మండల కార్యదర్శి హరినాథ్, రైతులు పాల్గొన్నారు.

సబ్ జైల్ వద్ద మాట్లాడుతున్న గౌరు వెంకట్ రెడ్డి

టిడిపి నేతలపై దౌర్జన్యం : గౌరు

ప్రజాశక్తి - నందికొట్కూరు

పట్టణంలోని ప్రశాం తంగా ఉన్న గ్రామాలలో వైసిపి నాయకులు చిచ్చు పెట్టి, టిడిపి కార్యకర్తలపై దౌర్జన్యం చేస్తున్నారని నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షుడు గౌరు వెంకట్ రెడ్డి ఆరోపిం చారు. సోమవారం నందికొట్కూర్ సబ్ జైల్లో ఉన్న టిడిపి నాయకులు పలుచాని మహేశ్వర్ రెడ్డి, పలుచాని జనార్ధన్ రెడ్డిని సోమవారం ఆయన పరామర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రాతకోట జాతరలో జరిగిన ఘర్షణ దృష్టిలో పెట్టుకుని పగిడ్యాల పోలీసులు టిడిపి నాయకులను వేధించడం తగదని ఆయన అన్నారు. వైసిపి పార్టీలను రెండు వర్గాలు ఉన్నాయని వీరి మధ్య సయోధ్యకు కుదరచడానికి అధిష్టానానికి సాధ్యం కావడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో షకిల్ అహ్మద్, జయ సూర్య, లాయర్ జాకీర్ హుస్సేన్,మూర్తుజావలి, నిమ్మకాయల మోహన్,కళాకార్, బొల్లెద్దుల రాజన్న, నిమ్మకాయల రాజు,మద్దిలేటి, ప్రభు కుమార్,బ్రహ్మయ్య, ప్రవీణ్ ర గడ , టిడిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

బంగారు కమండలం సమర్పణ

ప్రజాశక్తి - శ్రీశైలం

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వాళ్ళ దేవస్థానానికి సికింద్రాబాద్‌కు చెందిన ఎస్ రాహుల్ విజయలక్ష్మిలు బంగారు కమండలాన్ని సోమవారం ఇఒ లవన్నకు విరాళం అందజేశారు. ఈ బంగారు కమండలం బరువు 570 గ్రాములు ఉందని దాతలు తెలిపారు. దాతలకు శేష వస్త్రాలను ప్రసాదాలను సంబంధిత ధ్రువపత్రాన్ని ఆలయ అందజేశారు. **అన్నదాన పథకానికి విరాళం :** కర్నూలుకు చెందిన చెన్నారెడ్డి ఒక లక్ష 116 రూపాయలను విరాళం అందజేశారు.

సామాన్యులకు సౌకర్యాలు కల్పిస్తే కర్మనా?

- ఆర్థిక మంత్రి బుగ్గన

ప్రజాశక్తి - బేతంచర్ల

రాష్ట్రంలో సామాన్యులకు సౌకర్యాలు కల్పిస్తూ సంక్షేమాలు చేపడితే ప్రతిపక్షాలు కర్మా అని చెప్పడం సిగ్గుచేటని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి అన్నారు. సోమవారం బేతంచెర్ల పట్టణంలోని మూడవ సచివాలయ భవనాన్ని ఆరు బుక్కాపురం లింకు రోడ్డును ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్ కొత్తపల్లి బస్ స్టేజి నుండి నుండి బుక్కాపురం వరకు వేసిన తారు రోడ్డుపై పాదయాత్ర చేశారు. అనంతరం గ్రామంలో ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను కల్పిస్తూ సంక్షేమ పథకాలను అందజేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని ఆయన అన్నారు. దీనిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కనికట్టుకొని తప్పుడు ప్రచారం చేయడం జరుగుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. ఈ కార్యక్రమం లో బేతంచెర్ల మండలం ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలం రెడ్డి, మద్దిలేటి స్వామి చైర్మన్ రామచంద్రుడు, మాజీ వైస్ ప్రెసిడెంట్ కాజా గూని, నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఆర్థిక మంత్రి బుగ్గన

నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా దేరెడ్డి మహేశ్వర రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా దేరెడ్డి మహేశ్వర రెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. వైస్ చైర్మన్‌గా నంద్యాల మున్సిపాలిటి 42వ వార్డ్ సుంకులమ్మ వీధికి చెందిన చుమ్మా. నాగన్నను నియమించారు. ఆదివారం భాద్యతలు చేపట్టినట్లు దేరెడ్డి. మహేశ్వర రెడ్డి ప్రజాశక్తికి తెలిపారు. ఈ నెల 30వ తేదీన ఛైర్మన్, వైస్ చైర్మన్, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్‌ల ప్రమాణ స్వీకారం అధికారికంగా చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డి, నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి, ఎమ్మెల్సీ ఇషాఖ్ బాషా, రైతు సోదరులు పాల్గొంటారని ఛైర్మన్ వెల్లడించారు. నంద్యాల మండలం పోలూరు గ్రామం రైతు కుటుంబానికి చెందిన మహేశ్వర్ రెడ్డి కుటుంబం ఎన్నో ఏళ్లుగా రాజకీయంలో ఉంది. 2001లో పోలూరు గ్రామం సర్పంచ్‌గా పని చేశారు. శిల్పా మోహన్ రెడ్డి నంద్యాల రాజకీయాల్లోకి వచ్చాక ఆయన ఫాలోయర్‌గా ఉంటూ నంద్యాల మండలంలో పార్టీ అభివృద్ధికి కృషి చేశారు. తన సేవలను గుర్తించిన అధినాయకత్వం, మాజీ మంత్రి శిల్పా మోహన్ రెడ్డి, ఎమ్మెల్యే రవిచంద్ర కిషోర్ రెడ్డి, ఎంపీ పోచా బ్రహ్మానంద రెడ్డిలు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్‌గా ఎంపిక చేయడం నా పట్ల మరింత బాధ్యతను పెంచారని మహేశ్వర రెడ్డి అన్నారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి ప్రజాప్రతినిధుల సహకారంతో కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

రహదారుల భద్రతకు పటిష్ట చర్యలు

జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టర్

మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, చిత్రంలో ఎస్‌పి

జిల్లాలో ముఖ్య కూడళ్లలో గుర్తించి 29 ప్రమాద బ్లాక్ స్పాట్లలో నేషనల్ హైవే, ఆర్ అండ్ బి, రవాణా, మున్సిపల్ అధికారులు సంయుక్తంగా తనిఖీలు నిర్వహించి భద్రత ప్రమాణాలను పటిష్టంగా అమలుపరచాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలానీ సామూన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో రహదారుల భద్రత, ప్రమాదాల నియంత్రణపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. జిల్లా ఎస్పి రఘువీర్ రెడ్డి, ఇంచార్జి జిల్లా రవాణాధికారి శ్రీకాంత్, డిఎంహెచ్ఓ డా. వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ రహదారుల్లోని సమీప ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రులకు ఐ ర్యాడ్ యాప్‌ను అనుసంధానం చేసి ప్రమాద క్షతగాత్రుల చికిత్సపై ఎప్పటికిప్పుడు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఆర్ అండ్ బి రహదారుల కిరివైపులా జంగిల్ క్లియరెన్స్, ప్రమాద ఘంటికలు, గుర్తింపు సూచికల బోర్డులు ప్రదర్శిం చేలా చర్యలు తీసుకోవాలని ఆదేశం చారు. జిల్లా ఎస్పీ రఘువీర్ రెడ్డి మాట్లాడుతూ రోజు రోజుకి పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్, కార్లలో ప్రయాణించే వ్యక్తులు సీటు బెల్టు ధరించడం, సెల్ఫోన్ మాట్లాడుతూ వాహ నాలు నడపడం తదితర అంశాలపై అవగా హన కల్పిస్తున్నామన్నారు. రెండు నెలల అనం తరం రవాణా నిబంధనలను అతిక్రమి ంచిన వాహన చోదకులపై కఠిన చర్యలు తీసుకు ంటామని ఎస్పీ వివరించారు. జాతీయ, రాష్ట్ర రహదారుల్లో స్పీడ్ గన్స్, సీసీ కెమెరాలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశం చారు. ఈ సమావేశంలో ఎంవీఐలు రవి శంకర్ నాయక్, జి టి నాయుడు, క్రాంతికుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

గఫార్ కుటుంబాన్ని ఆదుకుంటాం

- ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆళ్లగడ్డ మున్సిపాలిటీ 12వ వార్డు పరిధిలోని రెహమాన్ వీధిలో సోమవారం అనారోగ్యం తో మృతి చెందిన గఫార్ (27) కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్ర రెడ్డి భరోసా ఇచ్చారు. సోమవారం మృతుడి ఇంటి వద్దకు ఎమ్మెల్యే చేరుకొని మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సిఎం సహాయ నిధి నుంచి కుటుంబానికి ఆర్థిక సాయం అందించేందుకు తన వంతు ప్రయత్నం చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆళ్లగడ్డ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, నంద్యాల విజయ డెయిరీ డైరెక్టర్ గంగుల విజయసింహారెడ్డి, కాంట్రాక్టర్ షేక్ నజీర్, మత గురువు షాదిక్,సచివాలయ కన్వీనర్ అబ్బాస్, అమీర్ భాష ,మహమ్మద్, బషీర్ , మక్బుల్, తదితరులు పాల్గొన్నారు.

మృతదేహానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే గంగుల నాని

డిప్యూటీ తాసిల్దార్ మహబూబ్ బాషా,కు వినతిపత్రం అందజేస్తున్న ఎంఆర్పిఎస్ నాయకులు

విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - రుద్రవరం

విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షులు చెరుకు కోటేష్ మాదిగ, ఉపాధ్యక్షురాలు మల్లెలక్ష్మీ దేవి డిమాండ్ చేశారు. సోమవారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట వారు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల, కళాశాలలో విద్యార్థిని విద్యార్థులకు సంక్రాంతి దసరా పండుగ ఇచ్చే వారం రోజుల సెలవు దినాలను రంజాన్, క్రిస్టమస్‌కు పండగలకు కూడా వారం రోజులు సెలవులు ప్రభుత్వం ప్రకటించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం స్కాలర్షిప్ రద్దు విరమించుకోవాలని, హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం విద్యార్థులకు 25 శృతం సీట్లిచ్చే విషయంపై చర్యలు చేపట్టాలన్నారు. 5 సంవత్సరాలు చిన్నారులు మొదలుకొని ఆపై చదువు విద్యార్థులందరికీ ఎటువంటి ప్రమాదం జరిగిన రూ. 10,లక్షల బీమా పథకం ప్రభుత్వము కల్పించాలన్నారు. అనంతరము సమస్యలపై డిప్యూటీ తహశీల్దార్ మహబూబ్ బాషాకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు దాసరిజ్వాల, నరసింహ, ఆంటోనీ, లక్ష్మీ నరసయ్య, మధు, ఓబులయ్య, ఆదినారాయణ, బాలస్వామి, శంకర్, నాగేంద్ర, లక్ష్మీదేవి, బుజ్జయ్య పాల్గొన్నారు.

వైసిపి ప్రభుత్వంలో భారీగా పెరిగిన ధరలు : టిడిపి

ప్రజాశక్తి - ప్యాపిలి

ప్యాపిలి పట్టణంలో ఇదేమి కర్మ రాష్ట్రానికి కార్యక్రమును టిడిపి నేతలు నిర్వహించారు. డోన్ నియోజకవర్గం ఇంచార్జ్ ధర్మవరం సుబ్బారెడ్డి, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణ పాల్గొని మాట్లాడారు. వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోనే ధరలు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. కార్యక్రమంలో మురళీ కృష్ణ గౌడ్, రాఘవేంద్ర, లక్ష్మి నారాయణ యాదవ్, వెంకటేశ్వర రెడ్డి, రామ్మోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. **జూపాడుబంగ్లా:** మండల టిడిపి నాయకులు నారాయణరెడ్డి, గిరీశ్వర్ రెడ్డిల ఆధ్వర్యంలో మండలంలోని తరిగోపుల గ్రామంలో ఇదేం కర్మ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం పంటలకు మద్దతు ధర ఇవ్వడం లేదన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి కాకరవాడ చిన్న వెంకటస్వామి, నాయకులు దొరబాబు రెడ్డి, కోట్ల నారాయణరెడ్డి, శ్రీరాములు, పెద్ద చింతన, చిన్న నాగేశ్వరరావు పాల్గొన్నారు.

కమలాపూర్ గ్రామంలో ..

సంజామల : మండలంలోని కమలాపూర్ గ్రామంలో సర్పంచ్ విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఇదేమి కర్మ కార్యక్రమను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు ఇంటింటికి తిరిగి ప్రభుత్వం చేస్తున్న అరాచకాల గురించి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో గ్రామ నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, పోకల మద్దిలేటి, వాహబ్ హుస్సేన్, రామకృష్ణయ్య, మల్లి హుస్సేన్, మాధవ, జాకీర్ హుస్సేన్ పాల్గొన్నారు.

తరిగోపుల గ్రామంలో ఇదేం కర్మ పోస్టర్ ఆవిష్కరిస్తున్న టీడీపీ నాయకులు

కమలాపూర్ గ్రామంలో ..

డిగ్రీ అధ్యాపకులకు పదోన్నతులు కల్పించాలి : ఒంటేరు

ప్రజాశక్తి - బనగానపల్లె

డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకులకు పదోన్నతులు కల్పించాలని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి ఒంటేరు శ్రీనివాసరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని డిగ్రీ కళాశాలలో ఒంటేరు శ్రీనివాస్ రెడ్డి మొదటి ప్రాధాన్యత ఓటు తనకు వేసి గెలిపించాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యాపకుల సమస్యల గురించి చర్చించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు పరిష్కారం అవ్వాలంటే చట్టసభల్లో అధ్యాపకుల ఉపాధ్యాయుల వాణి వినిపించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలోని ఒప్పంద అధ్యాపకులను క్రమబద్ధీకరించాలని ఆయన కోరారు. సిపిఎస్ వ్యవస్థను రద్దు చేసి పాత పింఛను పథకాన్ని అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు అధికార ప్రతినిధి వీరభద్రుడు, నాయకులు జీవీ సుబ్బారెడ్డి, హిందీ ప్రచార సభ ప్రతినిధి షేక్షావలి, అధ్యాపకులు సూర్యనారాయణ రెడ్డి, నారాయణ, రవి, ఉపాధ్యాయులు హబీబుల్లా, మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ కళాశాలలో ప్రచారం నిర్వహిస్తున్న దృశ్యం

ఆదర్శనీయ నేత నేతాజీ

ప్రజాశక్తి - ప్యాపిలి

ఆదర్శనీయ నేత నేతాజీ అని ఎస్‌టియు జిల్లా ఉపాధ్యక్షులు వెంకటే నాయక్ అన్నారు. ఎస్టీయు ప్యాపిలి ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలను స్థానిక ఎస్టీయు మండల శాఖ ప్రాంతీయ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నేతాజీ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా కౌన్సిలర్ సుభాష్,మీడియా కన్వీనర్ మనోహర్, శేష నాయక్, విజయ్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **చాగలమర్రి :** పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కోటయ్య ఆధ్వర్యంలో నేతాజీ జయంతి వేడుకలు నిర్వహించారు. **నంద్యాల రూరల్ :** నంద్యాల పట్టణంలోని జగజ్జనని నగర్‌లో నేతాజీ జయంతిని పురస్కరించుకొని సుభాష్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్, డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తం ఆధ్వర్యంలో వికలాంగులకు దుస్తులు పంపిణీ చేశారు. అంతకుముందు ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ డిపి మస్తాన్ వలి నేతాజీ చిత్రటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సుభాష్ యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ సయ్యద్ మౌలాలి, ఆరిఫ్, ఫారుక్, జగదీష్ రావు, డిజేబుల్డ్ రైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, సభ్యులు జిలాని, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు. **నంద్యాల :** స్థానిక రామకృష్ణ డిగ్రీ, పీజీ కళాశాలలో చైర్మన్ జి రామకృష్ణారెడ్డి, కళాశాల డైరెక్టర్ జి హేమంత్ రెడ్డిల పర్యవేక్షణలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ జి.రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చంద్రబోస్ జీవితాన్ని ఆదర్శమని తెలిపారు. **బనగానపల్లె:** పట్టణంలోని గ్రంథాలయంలో సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను గ్రంథాలయాధికారి జలాల్ బషీర్ అహ్మద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. **రుద్రవరం :** ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు అధ్యక్షతన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. **పాణ్యం :** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో స్థానిక కస్తూర్బా స్కూల్లో నేతాజీ జయంతి వేడుకలు, జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్ ఆధ్వర్యంలో బాలికలకు మందులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా ఎంఇఒ ఆర్ కోటయ్య పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ జిల్లా కోశాధికారి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు మద్దిలేటి, ఉస్మాన్ బాష, పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** ఆళ్లగడ్డ మున్సిపాలిటీ పరిధిలోని పడకండ్ల కేపీజీ పాఠశాలలో ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ నంద్యాల డివిజన్ అధ్యక్షులు అమిర్ బాష ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు.

నేతాజీ చిత్ర పటానికి నివాళ్లు అర్పిస్తున్న నేతలు

అనుమతి లేని మందులను అమ్మితే చర్యలు : ఏడిఎ

ప్రజాశక్తి - పాములపాడు

మండల షాపు యజమానులు రైతులకు తప్పనిసరిగా రసీదులు ఇవ్వాలని అలాగే అనుమతిలేని మందులు అమ్మితే కఠిన చర్యలు ఉంటాయని ఆత్మకూరు ఏడిఏ ఆంజనేయ, మండల వ్యవసాయ అధికారి పనిశ్వర్ రెడ్డిలు పేర్కొన్నారు. రైతుల ఫిర్యాదు మేరకు షాపును సోమవారం తనిఖీ షాపులను తనిఖీ చేశారు. రైతు దగ్గర ఎలాంటి బిల్లు రసీదు లేనందున 15 ప్యాకెట్లను నాణ్యత ప్రమాణాల ల్యాబ్‌కు పంపించడం జరిగిందన్నారు. రైతులు తప్పనిసరిగా షాపు నుండి బిల్లు పొందాలన్నారు.

మందుల షాపులో తనిఖీ చేస్తు ఏడిఎ

మెస్ ఛార్జీలు పెంచాలి : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి - నందికొట్కూరు

ధరలకు అనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్స్ చార్జెస్ పెంచాలని నందికొట్కూరులోని ఎమ్మెల్యే కార్యాలయం నందు ఎస్ఎఫ్ఐ నాయకులు ఎమ్మెల్యే తొగ్గురు ఆర్థర్‌కు వినతిపత్రం అందజేశారు. ఎస్ఎఫ్ఐ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి డక్క కుమార్ మాట్లాడుతూ పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలు కనుగుణంగా హాస్టల్ విద్యార్థులకు మెస్ కాస్మెటిక్ ఛార్జీలు పెంచి, ప్రతి నెల రెగ్యులర్‌గా ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షుడు హరివర్ధన్, సహాయకార్యదర్శి శ్రీకాంత్ తదితరుల పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి పత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

సిసి కెమరాలు ఏర్పాటు

ప్రజాశక్తి - పగిడ్యాల

మండలంలోని లక్ష్మాపురం అంచ సమీపాన సిసి కెమరాలు ఏర్పాటు చేసినట్లు ముచ్చుమర్రి ఎస్ఐ నాగర్జున సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడారు. లక్ష్మాపురం గ్రామ పెద్దల సహకారంతో రెండు సిసి కెమరాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. పగిడ్యాల, ఆంజనేయ, బిరవోలు,సంకిరేణిపల్లే, లక్ష్మాపురం,ప్రాతకొట,ఘణపురం గ్రామాల్లో ఎవ్వరు వెల్తున్నారో.. వస్తున్నారో సిసిలతో తెలుస్తుందన్నారు.

ఘనంగా వాసవిమాత ఆత్మార్పణ దినోత్సవం

ప్రజాశక్తి - అవుకు

పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవ వేడుకలు భక్తిశ్రద్ధలతో సోమవారం జరిగాయి. ఆర్యవైశ్యుల కులదైవం అయిన శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవం సందర్భంగా ఔకు పట్టణం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి పూజలు నిర్వహించారు. భక్తులు అమ్మవారిని దర్శించి కానుకలను సమర్పించారు. పట్టణంలోని ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

వికలాంగులకు మందుల పంపిణీ

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో, అజోవిభో కందాళం ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పా జోష్యుల సత్యనారాయణ సౌజన్యంతో దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వికలాంగులకు మందులను సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నంద్యాల వికలాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న విలకలాంగులకు అవసరమైన నెలవారి మందులను సంక్షేమ సంఘం తరఫున కొనుగోలు చేసి ఉచితంగా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఇటీవల నంద్యాలలో అజో విభో కందాళం వారు నాటక సాహితీ సదస్సులు నిర్వహించిన సందర్భంగా, వికలాంగులకు ఈ నెల మందుల కొనుగోలుకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు అప్పా జోస్యుల సత్యనారాయణ ఆర్థిక సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో కళారాధన కార్య నిర్వాహక కార్యదర్శి ఎస్ ఆర్ ఎస్ ప్రసాద్, కార్యవర్గ సభ్యులు శివరామిరెడ్డి, మెగా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించాలని ప్రచారం

ప్రజాశక్తి - పాణ్యం

ఎమెల్సీ ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా ఎమ్మెల్సీకి పోటీ చేస్తున్న భూమి రెడ్డి రాజగోపాల్ రెడ్డిని గెలిపించాలని భూమి రెడ్డి సాయి శ్రీనివాస రెడ్డి పాణ్యం విస్తృతంగా ప్రచారం చేశారు. సోమవారం వారు సుగలిమెట్టలోని ఆదర్శ పాఠశాల, విజయాని కేతన్ పాఠశాల, వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో టిడిపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు లాయర్ బాబు, రమణ మూర్తి, రంగ రమేష్,జయరామి రెడ్డి, రాం పుల్లారెడ్డి,భాస్కర్ రెడ్డి,గుజ్జులా సుబ్బయ్య,ఖాదర్,చంద్ర నాయక్ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి గుడి తొలగింపు

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

కొలిమి గుండ్ల బస్టాండ్ సమీపంలో ఉన్న వాల్మీకి గుడి శిథిలా వ్యవస్థకు చేరడంతో ఆ గుడిని తొలగింపు పనులను వాల్మీకి మండల అధ్యక్షుడు ఉలవల నరసింహుడు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభి ంచారు. ఈ ప్రాంతంలో నూతన గుడిని నిర్మిస్తామని వాల్మీకి మండల అధ్యక్షుడు ఉలవల నరసింహుడు అన్నారు. వాల్మీకి సంఘం వాల్మీకి సంఘం నాయకులు మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్, వాల్మీకి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

తొలగించిన వాల్మీకి గుడి

పాత్రికేయ రంగాన్ని పరిరక్షించాలి

ప్రజాశక్తి - ఆత్మకూర్

పాత్రికేయ రంగాన్ని ఆదుకోవాల్సిన ఆ రంగాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రభుత్వాలపై ఉన్నదని సీనియర్ పాత్రికేయుడు జోసెఫ్ చంద్రశేఖర్ అన్నారు. ఇటీవల మరణించిన సీనియర్ పాత్రికేయుడు అల్తాపు హుస్సేన్ సంస్మరణ సభ సోమవారం నాడు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఎంపీడీవో మోహన్ కుమార్, ఈవోఆర్డి కవిత రెడ్డి, వైయస్ఆర్‌సీపీ నాయకులు రాజమోహన్ రెడ్డి, పువ్వాడ భాస్కర్, పాత్రికేయులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం శీలం శేషు అధ్యక్షతన జరిగిన సంతాప సభలో పలువు మాట్లాడారు. నేడు ప్రభుత్వాలు పాత్రికేలపై తమ ప్రతాపాన్ని చూపుతున్నాయని, వృత్తి పనులు సైతం వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు కృష్ణ, సైపుద్దీన్, రఘురాముడు, రవికుమార్, జలీల్, రషీద్, డేవిడ్, పీటర్ తదితరులు పాల్గొన్నారు.

సంతాప సభలో మాట్లాడుతున్న సీనియర్ పాత్రికేయుడు జోసఫ్ చంద్రశేఖర్

స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న రాంకో ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజ్

విద్యాభివృద్ధికి రాంకో కృషి

- రాంకో ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజ్

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

విద్యాభివృద్ధికి కృషి చేస్తాం అని రాంకో ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజ్ అన్నారు. సోమవారం కొలిమిగుండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపల్ శ్రీనివాసులు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాంకో సిమెంటు పరిశ్రమ ప్రెసిడెంట్ రెడ్డి నాగరాజ్, జనరల్ మేనేజర్ రవి కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థుల కోసం రాంకో సిమెంట్ పరిశ్రమ కృషి చేస్తుందని, అందులో భాగంగా క్రీడలను ప్రోత్సహించడం కోసం క్రీడా సామాగ్ని కళాశాల గ్రౌండ్‌ను అభివృద్ధి చేసేందుకు ఇస్తామన్నారు. రాంకో సిమెంట్స్ వారి ఆధ్వర్యంలో స్పోర్ట్స్ కిట్స్ అందజేస్తాందన్నారు. అనంతరం స్పోర్ట్స్ కిట్స్ ఫ్యాక్టరీ ప్రెసిడెంట్ విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

- విజేతగా జూపాడుబంగ్లా టీమ్

ప్రజాశక్తి - జూపాడుబంగ్లా

సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ముగిసింది. ఈ పోటీల్లో జూపాడుబంగ్లా క్వార్టర్స్ మహమ్మద్ టీమ్ విజేతగా నిలిచి రూ.20 వేల నగదు పురస్కారాన్ని దక్కించుకుంది. క్రికెట్ టోర్నమెంట్లో మొత్తం 42 జట్లు పాల్గొనగా జూపాడుబంగ్లా క్వార్టర్స్ టీం మొదటి స్థానంలో నిలిచింది. పాములపాడు ఎస్సీ కాలనీ జట్టు రన్నర్‌గా నిలిచింది. మూడో స్థానంలో జూపాడుబంగ్లా వాటర్స్ రాజశేఖర్ రెడ్డి టీం గెలుపొందింది. విజేతలకు సోమవారం నగదు బహుమతులను అందజేశారు.

చలో సిద్దేశ్వరం విజయవంతం చేద్దాం : ఎంఆర్‌పిఎస్

ప్రజాశక్తి - నంద్యాల

ఈనెల 28న చేపడుతున చలో సిద్దేశ్వరంను విజయవంతం చేద్దామని నంద్యాల ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ.సి. వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు. సోమవారం రాయలసీమ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా ఎంఆర్‌పిఎస్ (దండోరా) ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు ఎన్ లక్ష్మణ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కృష్ణానది, తుంగభద్ర నదుల ద్వారా ప్రభుత్వం రాయలసీమకు హక్కుగా కేటాయించిన నీటి వాటా దశాబ్దాలుగా అందడం లేదన్నారు. నదులలో పుష్కలంగా నీరు ప్రవహిస్తున్నా హక్కుగా 19 లక్షల ఎకరాలకు రాయలసీమలో నీరు పారాల్సి ఉన్నా కేవలం 8 లక్షల ఎకరాలకు మాత్రమే నీరు అందుతుందన్నారు. మిగిలిన 11లక్షల ఎకరాల నీరు ఎక్కడికి పోతుందని దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారుల నిర్మాణంలో భాగంగా అటు తెలంగాణ - ఇటు ఆంధ్రప్రదేశ్‌ను కలుపుతూ 167కె పేరుతో నాలుగు లైన్ల జాతీయ రహదారి చేపడుతూ సిద్దేశ్వరం వద్ద కృష్ణానదిపై సుమారు 11 వందల కోట్ల రూపాయలతో ఐకానిక్ (తీగల) వంతెన నిర్మాణం చేస్తుందని, ఆ తీగల వంతెన వల్ల రాయలసీమకు ఏమి ఉపయోగం ఉండదన్నారు. అనంతరం చలో సిద్దేశ్వరం ప్రచార కరపత్రాలు, గోడపత్రికలు విడుదల చేశారు. నంద్యాల నాయకులు ప్రకాష్, నవీన్, మహానంది మండల నాయకులు కృపాకర్, శిరివెళ్ల నాయకులు జోషఫ్, ఈశ్వర్, మాల మహానాడు మహానంది నాయకులు చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె:** సంగమేశ్వరం వద్ద కృష్ణా నదిపై ఐకానిక్ బ్రిడ్జి బదులు రోడ్డు కం బ్యారేజ్ నిర్మించాలని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకులు రాయల సీమ స్టీరింగ్ కమిటీ నాయకులు సీమకృష్ణ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రి, జూనియర్ కళాశాలలో రాయలసీమ ప్రజా ప్రదర్శనను విజయవంతం చేయాలని సదస్సును నిర్వహిం చారు. ఈ సందర్భంగా సీమకృష్ణ మాట్లాడారు. ఈనెల 28వ తారీఖున చలో సిద్దేశ్వరంను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హరి నాయుడు, గోపాల్ పాల్గొన్నారు.

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

80 బన్నూరు గ్రామంలో గడప గడపకు

జూపాడుబంగ్లా: ప్రజా సంక్షేమమే వైయస్ జగన్ ప్రభుత్వ ధ్యేయమని, ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తోందని, పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ఆర్థర్ అన్నారు. 80 బన్నూరు గ్రామంలో 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు మహిళా నాయకురాల్లు మహేశ్వరమ్మ, రమేష్ గౌడ్ , శివానందరెడ్డి, తూడిచెర్ల సర్పంచ్ బాల మద్దిలేటి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బన్నూరు గ్రామంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్

గిరిజన విద్యార్థులకు ఉచిత వైద్య సేవలు

ప్రజాశక్తి - ఆత్మకూరు

మండల పరిధిలోని బైర్లూటి గిరిజన వసతి గృహాల్లోని విద్యార్థి విద్యార్థినీలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బైర్లూటి పరిధిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను బైర్లూటి వైద్యాధికారి డా.పవన్ కుమార్ సిబ్బందితో కలిసి సోమవారం సందర్శించారు. విద్యార్థినులకు రక్త పరీక్షలు నిర్వహించి హీమో గ్లోబిన్ శాతాన్ని నమోదు చేశారు. కార్యక్రమంలో వైద్యాధికారి డా. పవన్ కుమార్ , కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

పంట నమోదు చేసుకోండి : ఎఒ

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రబీ సీజన్‌లో సాగు చేసిన పంటను ఈ క్రాప్ నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయధికారి పవన్ కుమార్ రైతులకు సూచించారు. సోమవారం మండలంలోని తిమ్మనాయనిపేట చింతలయ పల్లె గ్రామాలలో ఈ క్రాప్ నమోదును ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా చింతలయపల్లి సచివాలయాన్ని ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట నమోదును త్వరగా నమోదు చేసుకోవాలన్నారు.

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు

ప్రజాశక్తి - రుద్రవరం

మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన కాశీ విశ్వేశ్వర ఆంజనేయస్వామి దేవాలయంలో శ్రీ మహాగణపతి, సుబ్రహ్మణ్యఆంజనేయ, పార్వతి సమేత కాశీ విశ్వేశ్వర పునః ప్రతిష్ఠ, శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి నూతన విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

శభాష్ పోలీస్...

- గంట వ్యవధిలోనే పోయిన బంగారాన్ని రికవరీ చేసిన పట్టణ పోలీసులు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఆటోలో మరిచి పోయిన బ్యాగును అందులో ఉన్న బంగారు నగలను పోగొట్టుకున్న మహిళకు కేవలం గంట వ్యవధిలో ఆ మహిళకు అప్పగించి పలువురి చేత శభాష్ పోలీస్ అనిపించుకున్నారు. ఇందుకు సంబంధించిన వివరాలకు వెళితే.. ఆళ్లగడ్డ మండలం ఓబులంపల్లి గ్రామానికి చెందిన హసీనా అనే మహిళ ఆళ్లగడ్డకు ఆటోలో వచ్చింది. ఆటో దిగే హడావుడిలో ఆటోలోనే బ్యాగు మర్చిపోయి ఆటో దిగింది. ఆటో వెళ్లిపోయిన తర్వాత బ్యాగు ఆటోలో మర్చిపోయానని గుర్తించి అందులో పది తులాల బంగారు నగలు ఉండడంతో ఆందోళనతో పోలీస్ స్టేషన్ కి వెళ్లి సీఐ గంగనాథ్ బాబు కు ఫిర్యాదు చేసింది. మహిళ ఫిర్యాదు తీసుకున్న సిఐ వెంటనే సిసి టివి ఫుటేజ్, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఆధారంగా ఆటోను గుర్తించి గంట వ్యవధిలోనే బాధితులకు బంగారాన్ని అందజేశారు. ఆటో డ్రైవర్ తిరుపతయ్య కూడా నిజాయితీగా బ్యాగును అప్పగించారు. గంటవీధుల్లోనే వ్యవధిలోనే బంగారు నగలను బాధితులకు అప్పగించినం దుకు డిఎస్పి సుధాకర్ రెడ్డి పట్టణ సీఐ జీవన్ గంగనాథ్ బాబును,ఎస్ఐలు తిమ్మయ్య, వెంకటరెడ్డి, సిబ్బందిని అభినందించారు. ఈ సమావేశంలో టౌన్ ఎస్ఐలు వెంకటరెడ్డి, తిమ్మయ్య, హెడ్ కానిస్టేబుల్ హుస్సేన్, కానిస్టేబుల్ అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

బాధితులకు బంగారం అందజేస్తున్న పోలీసులు

ఘనంగా నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు

పజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ జనార్దన్ రెడ్డి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మధ్య కేక్ కట్ చేసి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా నాయకుడుగా ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా "యువగళం" నినాదంతో చేపడుతున్న పాదయాత్రకి ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అత్తార్ జహిద్ హుస్సేన్, టిడిపి వాణిజ్య విభాగం నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య, పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, పాతపాడు సర్పంచ్ బెడదల మహేశ్వర రెడ్డి యాగంటి పల్లె ఉపసర్పంచ్ బండి మౌళీశ్వర రెడ్డి టిడిపి పట్టణ అధ్యక్షులు ఖాసింబాబు, టిడిపి మైనార్టీ సెల్ బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులు రాయలసీమ సలాం, తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను స్థానిక టిడిపి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి కేకు కట్ చేసి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుడ్డా రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు యువతకు పార్టీ బలోపేతానికి తీసుకోవలసిన దశ నిర్దేశాన్ని చూపడం జరిగిందని, అందులో భాగంగానే నారా లోకేష్ పాదయాత్రను ప్రారంభిస్తున్నారన్నారు. రాష్ట్రంలో నియంత్రణ పాలన సాగుతున్నదన్నారు. కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్, న్యాయవాది గోవిందరెడ్డి, గిరిరాజు, మల్లికార్జున్ రెడ్డి, వెన్న శ్రీధర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **డోన్ :** డోన్ పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు జాతీయ తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను డోన్ పట్టణ టిడిపి అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు అధ్యక్షతన డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి టిడిపి నాయకులతో కలసి కేక్ కటింగ్ చేశారు. ఈ సందర్భంగా డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ పార్టీ కొరకు ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా పనిచేయాలన్నారు. పార్టీకి బలం కావాలంటే కార్యకర్త బలోపేతం కావాలని సూచించారు. వచ్చే ఎన్నికలలో టిడిపి పార్టీని గెలిపించుకునేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశంపార్టీ కార్యదర్శి వలసల రామకృష్ణ, నంద్యాల జిల్లా టిడిపి అధికార ప్రతినిధి విజయ్ భట్,దేవరబండ వెంకటనారాయణ గౌడ్,నంద్యాల జిల్లా టిడిపి బిసి సెల్ అధ్యక్షులు ప్రజావైద్యశాల మల్లిఖార్జున, నంద్యాల జిల్లా టిడిపి కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు,రాష్ట్ర తెలుగుదేశంపార్టీ లీగల్ సెల్ కమిటీ సభ్యులు మధుసూదన్ గౌడ్,డోన్ మండలం టిడిపి ఉపాధ్యక్షులు మిద్దపల్లె గోవిందు,డోన్ నియోజకవర్గ టిడిపి తెలుగు యువత అధ్యక్షులు కుమ్మరి సుధాకర్, నంద్యాల జిల్లా టిడిపి తెలుగు యువత కమిటీ సభ్యులు గుమ్మకొండ హరిశంకర్, నంద్యాల జిల్లా టిడిపి తెలుగు యువత కమిటీ సభ్యులు బోరెడ్డి అభిలాష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు:** నారా లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకలను నందికొ ట్కూరు నియోజకవర్గ టిడిపి అధికార ప్రతినిధి డాక్టర్ కాకరవాడ చిన్న వెంకటస్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. అంతకుముందు సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా చంద్రబోస్ చిత్రపటానికి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, ఐటీడీపీ అధ్యక్షులు మూర్తుజావలి, మైనారి టీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి షకీల్ అహ్మద్, లీగల్ సెల్ నాయకులు జాకీర్ హుస్సేన్, బీసీ సెల్ అధ్యక్షులు వేణుగోపాల్, మధిలేటీ, వార్డు ఇన్చార్జులు కళాకారు లింగేశ్వర గౌడ్, కృష్ణారెడ్డి, మసాలా కాజా, వెంకటేష్, తెలుగు యువత అధ్యక్షులు కుమార్, బ్రహ్మ తదితరులు పాల్గొన్నారు. **బేతంచర్ల :** మండల కేంద్రంలోని టిడిపి కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ ఉన్నము ఎల్ల నాగయ్య, ఉన్నం చంద్రశేఖర్, షేక్షావల్లి చౌదరిల ఆధ్వర్యంలో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. బేతంచెర్ల పట్టణ సమన్వయ కమిటీ చైర్మన్ ఉన్నాం సుధాకర్, మాజీ ఎంపీటీసీ జాకిర్ల బేగ్, వాలిజ కమిటీ అధ్యక్షులు రేగటి భీమారెడ్డి, ఎండూరి మహేష్, జవ్వాజి వెంకటేశ్వర్లు, రాష్ట్ర ఎస్టీషాల్ కార్యదర్శి రవీంద్ర నాయక్, క్రిస్టియన్ కమిటీ కార్యదర్శి మేకల నాగరాజు, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి రూబెన్, కౌన్సిలర్ రాంగోపాల్, తదితరులు పాల్గొన్నారు. **పాములపాడు :** నారా లోకేష్ చేపట్టే పాదయాత్రను విజయవంతం చేస్తామని టిడిపి మండల అధ్యక్షులు చెల్లె హరినాథ్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, మధు, కృష్ణ, లింగాల సర్పంచ్ బాల మల్లేశ్వర్ రెడ్డి అన్నారు. పాములపాడులో నారా లోకేష్ పుట్టినరోజు వేడుకలను నిర్వహించారు. ఉస్మాన్ బాష, ఏ చంద్ర పాల్గొన్నారు.

కేకును కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి

కేకును కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి